నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
బుధవారం
24 ఏప్రిల్ 2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల

# వైకాపా పిచ్చితో ఎస్సై బూతు పురాణం


3 లో...

- ఎన్నికల పారదర్శకతను కాలరాసేలా ఎస్సై నాగశివారెడ్డి తీరు
- నామినేషన్‌కు వచ్చిన టిడిపి నేతలపై ఎస్ఐ ఓవర్ యాక్షన్
- ప్రపోజర్‌గా వెళ్లిన మండల అధ్యక్షుడు షంషుద్దీన్‌ను దూషణ
- మాటలతో చెప్పలేని విధంగా దుర్భషలడిన ఎస్సై
- ఎస్సై తీరుపై ఎమ్మెల్యే ఏలూరి ఆగ్రహం
- ప్రొపోజర్‌ను తిట్టే హక్కు మీకు ఎక్కడిది: ఎమ్మెల్యేఏలూరి
- జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే ఏలూరి
- వైసిపి తొత్తు నాగశివారెడ్డిపై నాడు శాఖాపరమైన చర్యలు
- అయినా మారని ఎస్సై నాగశివారెడ్డి వైఖరి
- ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తా: ఏలూరి సాంబశివరావు

## నరేంద్రవర్మ విజయం పక్కా



12 లో...

## బాలినేనికి ఓటమి తప్పదు

ఒంగోలులో వైసిపి ఖాళీ.. తెదేపాలోకి భారీగా వలసలు


12 లో...


7 లో...

## శాస్త్రోక్తంగా శ్రీ హరిహర క్షేత్రం మహా పూర్ణాహుతి, మహా కుంభాభిషేకం



## మండలంలో రెండో స్థానంలో నిలిచిన బాల భారతి విద్యా విహార్ స్కూల్




చెరువుపల్లి, మేజర్‌న్యూస్: ఈ సంవత్సరం 10వ తరగతి ఫలితాలలో మండలంలోని గూడవల్లి గ్రామంలో గల బాల భారతీయ విద్యా విహార్ పాఠశాల విద్యార్థి చరణ్ తేజ 574 మార్కులతో మండలంలోని రెండో ర్యాంక్ సాధించారు. పాఠశాల నుండి 20 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయిగా 20 మంది మంచి మా ర్కులతో పాస్ అయ్యారు. మా పిల్లలకు మంచి విద్యా బోధన అందించి వారి భవిష్యత్తుకు పునాదులు వేసిన పాఠశాల ప్రిన్సిపాల్ హాయగ్రీవా చార్యులు ను విద్యా ర్థుల తల్లిద ండ్రులు అభినందించారు. ఈ సంద ర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో పాఠశాల స్థాపించి చు ట్టుపక్కల గ్రామాలలోని వెనకబ డిన విద్యా ర్థులకు తక్కు వ ఫీజులతో ఉన్నతమైన విలు వగల చదు వులు విద్యా ర్థులకు బోధించడం చాలా సంతో షమని ఆయన అన్నా రు. ఈ పాఠశాలలో చదివిన విద్యా ర్థులు ఉన్నత శిఖరాలు అందుకోవాలి అని ఆయన అన్నా రు. పాస్ అయిన విద్యార్థులు అందరికీ అభినందనలు తెలి యజేశారు.

## అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



కర్లపాలెం,మేజర్‌న్యూస్: అగ్నిప్రమాదాల పట్ల అప్రమ త్తంగా ఉండాలని కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసై టీ చైర్మన్ ఈ పోలీసు రావు అన్నారు.శనివారం ప్యారలి గ్రామంలో జరిగిన మల్లెల సత్యం కుటుంబానికి అగ్నిప్రమాదస్తులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు తాత్కాలిక గుడారానికి టార్పలిన్ పట్టాను, వంట సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా పోలీసు రావు మాట్లాడుతూ బాపట్ల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బిఎస్ నారాయణ బట్టు ఆదేశాల మేరకు ఈ సహాయం అందించామని, వేసవిలో ప్రజలు అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు గంపాల వెంకటరెడ్డి, వల్లూరి వెంకట్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అనగానితోనే గ్రామాలలో అభివృద్ధి సాధ్యం: ఉప్పాల



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉంటేనే గ్రామాలు అభివృద్ధి చెం దుతాయని బాపట్ల పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు ఉప్పాల సాంబశివరావు అన్నారు. మంగళవారం ఆయన విలేకరుల తో మాట్లాడు తూ 40 సంవత్సరాల చరిత్ర కలిగిన రాజకీయ కుటుంబం మాది అని చెప్పుకునే నాయకులు కానీ ఈమధ్య వైసీపీలోకి కొత్తగా వచ్చిన నాయకులు అభి వృద్ధి గురించి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. నియోజక ˆవర్గానికి అభివృద్ధిని పరిచయం చేసింది అనగాని సత్యప్ర సాద్. నియోజకవర్గ పరిస్థితి 2014 ముందు అప్పటివరకు ఉన్న నాయకులు దోచుకోవటం, దాచుకోవటం తప్ప నియోజ కవర్గాన్ని పట్టించుకోలేదు. 2014లో తొలిసారి ఎమ్మెల్యేగా అనగాని సత్యప్రసాద్ గెలుపొందిన అప్పటినుండి నియోజకవర్గం అభివృద్ధి పదంలో నడిపారు. వేల కోట్లు నిధులు తీసుకువచ్చి నియోజక వర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్దే అని ఆయన అన్నారు. ప్రజల కష్ట సుఖాలలో తోడుగా ఉంటూ ప్రజల పక్షాన నిలబడి వైసిపి దుర్మార్గాలను చేధిస్తూ నిలబడిన వ్యక్తి అనగాని. కావున నియోజకవర్గ ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఉమ్మడి అభ్యర్థి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన కోరారు.

# పోటెత్తిన పసుపు దళం



- ◆పసుపు సాగరాన్ని తలపించిన జన సందోహం
- ◆విజయోత్సవ సభను తలపించేలా నామినేషన్ కార్యక్రమం
- ◆అధికార పార్టీ కి వెన్నులో వణుకు పుట్టేలా జన ప్రభంజనం
- ◆సీఎం కాన్వాయ్ కూడా అబ్బుర పరిచేలా ర్యాలీ

బాపట్ల, మేజర్‌న్యూస్: మనం చరిత్ర లో, పురాణాలలో, ఇతిహాసలలో రామా దండు అంటే విన్నాం. కానీ దృశ్య మాలి క రూపం లో మాత్రం మనం చూడ లేదు. ఇలా ఉంటారు అనేది కేవలం ఊహించటమే ఇప్పటి తరం వంతు అయింది. అయితే రామాదండు ఎలా ఉంటుందో తెలియదు కాని మంగళ వారం హనుమత్ జయంతి రోజున నియోజకవర్గంలో పసుపు దండు అదే వేగేశన దండు ను దృశ్య రూపంలో చూసాం. ప్రతి పక్షం పార్టీ లో అసలు ఏమి లేదు అని స్థాయి నుండి వేగేశన చేసిన కృషి వల్ల మార్పు కోరుకుంటున్న ప్రజానీకం గుండెల్లో నుండి ఏదైనా చేయగలం అనే దాకా ముందుకు సాగారు తెలుగు తమ్ముళ్లు. ఒక పక్క పార్టీ పై అభిమానం, మరో ప్రక్క వర్మ చేసే సేవాకార్యక్రమలు వెరసి మొత్తం గా మంగళవారం రోజు నామినేషన్ కోసం నియోజకవర్గ రహదారులు పసుపు మయం గా మారాయి. గతంలో పల్లెల్లోనుండి పట్టణాలకు వెళుతు న్నారని వినే వాళ్ళం. అదే ఇప్పుడు నిజం అయింది. పల్లె ల నుండి వందలాదిగా ప్రజలు స్వచ్చం దంగా తరలి వర్మ నామినేషన్ కార్యక్ర మంలో పాల్గొన్నా రు. పార్టీ కోసం ఎం దాకైనా అంటూ ర్యాలీ నిర్వహిం చారు. పిట్టలవాని పా లెం మండలం లోని అల్లూరు లక్ష్మీ నృసింహుని దేవాలయం లో ప్రథమ ంగా పూజలు నిర్వహించి ప్రారంభించిన ర్యాలీ లో వందలాది కార్ లు, ద్విచక్ర వాహనాలు చూసి అధికార పార్టీ వెన్ను లో వణుకు పుట్టేలా చేసింది. ఇంతింతై వటుడింతై అనే చందంగా ర్యాలీ ఒక్కో గ్రామాన్ని తాకుతుంటే ర్యాలీ ఇంకా పెరుగుతుంది. సుమారు రెండు కిలోమీటర్ల మేర ర్యాలీ వాహ నాలు ఉన్నాయి అంటే అతిశయోక్తి కాదు. నియోజకవర్గ ప్రజలు మొత్తం రోడ్డెక్కార అనే విధంగా జాతీయ రహదారి మొత్తం పసుపు మయం గా మారింది. పిట్టల వాని పాలెం మండలం లో ని ఛందోలు గ్రామంలో శ్రీ భగలా ముఖి అమ్మవారి దివ్య ఆశీస్సులు అందుకున్నాక వర్మ ర్యాలీ లో నిజాం రూపంలో సుమారు వందకు పైగా ద్వి చక్ర వాహనాలు, ఆటోలు తో పాల్గొని తన,తమ అభిమా నాన్ని ఆ గ్రామ ప్రజలు చాటుకున్నారు .ఇది విజ యో త్సవ ర్యాలీ న లేక నామినేషన్ ర్యాలీ న అంటూ పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అసలు ఇంత కాలం టీడీపీ పై ఇంత అభిమానం ఏమి అయింది. ఒక్క సరిగా సునామీ, ఉప్పె న లాగా అభిమానం ఉప్పొంగి ఇలా రహదారి పై కి విచ్చింది అంటూ ప్రజల్లో చర్చ సాగుతోంది. ఇలా మంగళవారం రోజు జరిగిన కార్యక్రమం చూస్తుంటే వర్మ గెలుపుతో చరిత్ర తిరగరాయటం తథ్యం అంటున్నారు రాజకీయ విశ్లేషకు లు. దీనికి ప్రధాన కారణం నేనే గొప్ప అనే అధికార పార్టీ భావన నుండి మనం అందరం ఒక్కటే అనే ప్రతిపక్షం భావన వలన ఇలా ప్రజలు తండోప తండా లుగా కార్యక్రమం పాల్గొన్నారు అని పలువురు గుసగుసలు ఆడుకుం టు న్నారు.అసలే వేసవి కాలం, మండుటెం డలు అయిన అభిమాన కట్టలు తెంచు కొని నమ్ముకున్న పార్టీ కోసం, నమ్మిన సిద్ధాంతాల కోసం, అభిమాన నాయకుని కోసం ఈ రోజు పసుపు దండు తమ సత్తా చాటి అధికార పార్టీ కి అల్టిమేటం జారీ చేసింది. పిల్లల దగ్గర నుండి పండు ముసలి వరకు అభిమానానికి వయసు సంబంధం లేదు అని నిరూ పించింది. ఏది ఏమైనా వేలాది మంది అభిమానుల నడుమ వర్మ నామినేషన్ కార్యక్రమం చరిత్ర లోనిలిచిపోయేలా ఉంది అనేది ప్రజల ఆలోచన.మాజీ ల సహకారం, జన సేన పార్టీ నాయకుల కోలాహలం అన్నీ కలసి ఉమ్మడి పార్టీ అభ్యర్థి వర్మ మంచితనం ఇంతటి కార్యక్రమం అద్భుతంగా నిలవటానికి కారణం. తమ ఓటు బ్యాంకు గా చెప్పుకుంటున్న కొన్ని సామాజిక వర్గాల వారు కూడా భారీ సంఖ్య లో తరలి రావటం వర్మ గెలుపుకు మాత్రం కార ణం అవుతాయి అంటూ ప్రజలు భావి స్తున్నారు. ఇదే మాత్రం ఓటు రూపంలో మారితే అధికార పార్టీ ఆశలు గాల్లంతే. అసమ్మతి నాయకుని పై వస్తే ప్రభం జనం ఎలా ఉంటుందో రుచి చూ సిన ట్లే సుమీ. ఈ కార్యక్రమంలో తెలు గుదే శం పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అభినందన సభ




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్ బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నడపబడుతున్న బాపట్ల పబ్లిక్ స్కూల్ 2024 మార్చ్ నెలలో జరిగిన సీనియర్ సెకండరీ బోర్డు ఎగ్జామినేషన్స్ నందు 94 % అత్యుత్తమ మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తెచ్చారని స్కూల్ ప్రధానోపా ధ్యాయులు వి ఎస్ రఘురాం తెలిపారు. పరీక్షలకు హాజరైన 69 మంది విద్యార్థులలో 32 మంది 500కు పైబడి మా ర్కులు సాధించడం గర్వకారణమని తెలిపారు. పాఠశాలలో జరిగిన విద్యార్థుల అభినందన కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ ముప్పలనేని శ్రీనివాసరావు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన స్కూల్లో చదివి అత్యుత్తమ మా ర్కులు సాధించిన విద్యార్థులు అందరూ భవిష్యత్తులో మరి ంత కృషి చేసి గొప్ప స్థానాలను పొందాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా 600 మార్కులు గాను 589 మార్కులు సాధించి స్కూల్ స్థాయిలో ప్రథమ స్థానం పొందిన ఏ విద్యా హర్షిని కి ఎమ్మెస్సార్ ట్రస్ట్ తరపున 10000 నగదు ప్రోత్సాహ బహుమతిని శ్రీనివాసరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ దోప్పలపూడి రామ్మోహన్రావు, గెల్లి. దిలీప్ కుమార్, సెక్రటరీ మానం నాగేశ్వరావు, జాయింట్ సెక్రెటరీ కొమ్మినేని హరి పద్మ ప్రసాద్, ట్రెజరర్ తాళ్లూరి రామకృష్ణారా వు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## భూగోళాన్ని పరిరక్షించుకోవాలి




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: అడవుల నిర్మూలన, సహజ వనరుల దోపిడి యధేచ్ఛగా జరుగుచుండుటవల్ల భూగోళం వేడెక్కి, జీవ మనుగడకే ముప్పు వాటిల్లు తుంది. ఫలితంగా అనేక జంతు వృక్ష జాతులు అంతరించి పోతున్నాయి. గను ల తవ్వకం, పారిశ్రామిక కార్యకలాపాల వలన విష రసా యనాలు నేలలో కలిసిపోయి నేలను నిరుపయోగం చేస్తు న్నాయి. మానవ జీవనరంగాలన్నిటిలో ప్లాస్టిక్ భాగమైపో యింది. విషపూరితమైన ప్లాస్టిక్ యొక్క సూక్ష్మ కణాలు మనం తినే ఆహారం ద్వారా, త్రాగే నీటి ద్వారా మన దేహం లోకి ప్రవేశించి క్యాన్సర్ తదితర భయానక అనారోగ్య సమస్యలకు కారణమౌతున్నాయి. విషపూరిత రసాయనిక గ్యాస్ లు వాతావరణంలోకి నిరంతరాయంగా విడుదలౌతు ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయి. ఇలాంటి విపత్కర పరిస్థితిలో మన ఉదాసీనత భూమాత వినాశనానికి దారితీస్తుంది. ఇటువంటి కాలుష్యాల నుండి భూగోళాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రపంచ ధరిత్రీ దినోత్సవం సందర్భంగా సోమవారం సాయంత్రం ఎకో హౌస్ లో జరిగిన కార్యక్రమం లో జిల్లా అటవీ శాఖ అధికారి ఎల్. భీమయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మానవత అధ్యక్షులు డాక్టర్ బి.శరత్ బోస్ అధ్యక్షత వహించారు. పర్యావరణవేత్త కె.రమణ కుమార్ ప్రసంగించారు. ఈ సందర్భంగా జరిపిన పోటీల విజేతలకు డి ఎఫ్ ఓ బహుమతులు అందజేశారు. చివరిలో పర్యావరణం పై పిల్లల చే స్కిట్ ప్రదర్శించబడింది.

## మూకుమ్మడిగా రాజీనామా పత్రాలు అందజేసిన వాలంటీర్లు



నగరం, మేజర్‌న్యూస్: వాలంటీర్ల సేవలను అడ్డుకుం టున్న నేపద్యంలో మండల పరిధిలోని సజ్జావారిపాలెం సచి వాలయ పరిధిలోని వాలంటీర్లు తమ రాజీనామా పత్రాలను మూకుమ్మడిగా అందజేశారు. మంగళవారం ఆ గ్రామ సచివాలయ పరిధిలోని వాలంటీర్లు తమ రాజీనామా పత్రా లను ఎంపీడీఓ ఎంకె చక్రపాణిప్రసాద్‌కు సమర్పించారు. ఇప్పటికే అల్లపర్రు సచివాలయ పరిధిలోని వాలంటీర్లు తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు.

## పాటిమీదపాలెంలో బిఎన్ ఎన్నికల ప్రచారం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా చీమకుర్తి మండలం పాటిమీదపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శంఖారావం బాబు సూపర్ సిక్స్ కార్యక్రమంలో పాల్గొని ఇంటి ఇంటికి వెళ్లి టీడీపీ మ్యానిపేస్ట్ పథకాల గురించి వివరిస్తూ సైకిల్ గుర్తు పై ఓటు వేసి మీ విజయ్ కుమార్‌ని ఆశీర్వాదించాలని సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ జనసేన బీజేపీ ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎన్. విజయ్ కుమార్ ప్రార్ధించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనసేన పార్టీ అధికార ప్రతినిధి రాయపాటి అరుణ గారు, కాంట్రాగడ్డ రమణయ్య, అవిసినేని వెంగన్న, పోలే పాపిరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఇస్తర్ల ఏడుకొండలు, బ్రహ్మా రెడ్డి, యడ్లపల్లి రాంబ్రహ్మం, కందిమల్ల గంగాధర్, వీర నాగిరెడ్డి, కూరాకుల కరుణాకర్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు గంగుల శివ పార్వతి, జనసేన పార్టీ నాయకులు తాతినేని రాము, చంద్, కీర్తిపాటి సాయి, కుడల సుబ్బరా యుడు, సొంగ నరేంద్ర, దరిమడుగు నాగరాజు, కోటేశ్వరరావు, దావులూరు అనిల్, ముత్యాల సురేష్, రావిపాటి శ్రీనివాసరావు, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఈతముక్కల వైసిపిలో భగ్గుమన్న విభేదాలు...?




- బాలినేని నామినేషన్ రోజున వర్గ పోరు బహిర్గతం
- జిల్లా నాయకత్వం దృష్టికి తీసుకువెళ్లిన రెండు గ్రామాల నేతలు

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : ఒంగోలు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి బాలినేని శ్రీనివాసులురెడ్డి నామినేషన్‌కు తరలి వెళ్తున్న ఈతముక్కల, మడనూరు గ్రామాల వైసీపీ నాయకుల మధ్య ఒక్కసారిగా వర్గ విభేదాలు బయట పడ్డట్లు సమాచారం. బాలినేని శ్రీనివాసులురెడ్డి సోమవారం నామినేషన్ వేసిన సందర్భంగా మండలంలోని 15 గ్రామాల నుండి అశేషంగా ప్రజలు భారీ వాహనాలతో ర్యాలీలతో తరలి వెళ్లే కార్యక్రమాన్ని సిద్ధం చేసుకున్నారు. ఏ గ్రామం నుండి ఏ నాయకుడు ఎంతమందిని తీసుకు వచ్చారనేది మండల ఇన్చార్జీలు ఆరా తీస్తున్నట్లు తెలిసింది. ఆ నేపథ్యంలో ఎవరి బలం ఏమిటో తేల్చుకునేందుకు నాయకులు ఆటోలు లతో ఎక్కువ జనాలను తరలించే ప్రయత్నం చేసుకున్నారు. ఈతముక్కలలో సచివాలయ కన్వీనర్ ఎంపీటీసీ మండల మాజీ పార్టీ అధ్యక్షులు జనాలను ఒంగోలు తరలించేందుకు రంగం సిద్ధం చేశారు. వారందరు ఆటోలను పెట్రోల్ బంకు వద్దకు చేర్చుకున్నారు. అదే సమయంలో మరో సీనియర్ నాయకులు వారి వాహనాలతో ఒంగోలు వెళ్తుండగా పెట్రోల్ బంకు వద్ద ఆగి ఉన్న ఆటోల సంఖ్య, జనం, ఎక్కువగా ఉండడంతో ఆగి ఆటోలో అద్దాలకు ఉన్న "ఆళ్ల రవీంద్రారెడ్డి సచివాలయ కన్వీనర్" అనే స్లిప్పులు అన్నింటిని బలవంతంగా తొలగించారు. ఆ సమయంలో గ్రామస్తులు ఎదుర్కోలేక, ఏమీ చేయలేక నిస్సహాయ స్థితిలో ఆ విషయాన్ని వారి నాయకులకు తెలియ పరిచారు. ఇప్పటి వరకు పార్టీలో పలు పదవులు చేపట్టి ప్రజలకు దగ్గరవుతూ, ఎక్కువ జనం రావడం చూసి ఓర్వలేక ఈ పని చేసి ఉంటారని, ఈ తరుణంలో వివాదానికి వెళితే పార్టీకి చెడ్డ పేరు వస్తుందని ఉద్దేశంతో ఆ నాయకుడు విషయాన్ని జిల్లా నాయకత్వానికి తెలిపినట్లు సమాచారం. అయితే ఆ సీనియర్ నాయకులు పార్టీకి దూరంగా ఉంటూ ఇప్పుడు కేవలం ఎన్నికల సమయంలో జిల్లా నాయకత్వం పిలుపుమేరకు బయటకు రావడం, ప్రజలు గమనిస్తున్నారని వాడే తగిన సమయంలో బుద్ధి చెప్తారని ఆ నాయకుడు అన్నట్లు తెలిసింది. ఈలోగా మడనూరు గ్రామంలో మాజీ ఎంపీటీసీ, ప్రస్తుత వైసిపి గ్రామ పార్టీ అధ్యక్షులు ఇద్దరు మధ్య ఆటోలు జనాలను తరలించడంలో మరో వివాదం ఏర్పడింది. మాజీ ఎంపీటీసీ ఎక్కువ సంఖ్యలో ఆటోలు ట్రాక్టర్లతో జనాలను తరలిస్తుంటే గ్రామ పార్టీ అధ్యక్షులు ఆటోలను తన పేరు కింద నమోదు చేయించాలని ఇద్దరు ఒకరిపై ఒకరు దుర్భాష లాడుకున్నట్లు సమాచారం చివరకు చొక్కాలు కూడా పట్టుకున్నట్లు తెలిసింది. చల్లగా ఈ పంచాయతీని కూడా జిల్లా నాయకత్వం దృష్టికి తీసుకెళ్లగా ప్రస్తుత ఎన్నికల తరుణంలో ఎవరు ఎవరికి మద్దతు పలికిన మరో వర్గం దూరమవుతారని ఉద్దేశంతో నాయకత్వం రెండు వర్గాలని నచ్చజెప్పి, ఐకమత్యంగా ఉండి ఎన్నికల్లో వైసీపీని భారీ మెజార్టీతో గెలిపించేందుకు మాత్రమే కృషి చేయాలని ఇతర విభేదాలు పక్కన పెట్టాలని జిల్లా నాయకత్వం బలమైన సంకేతాలు ఇచ్చినట్లు తెలిసింది. అయితే మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ లైన ఈతముక్కల, మడనూరులలో ఇలాంటి వర్గ విభేదాలు బయటపడటం మండలమంతా చర్చకు దారి తీసింది. ఇంతకంటే ఎక్కువ విభేదాలు ఉన్న ఇతర గ్రామాలలో బయటపడకుండా ఈతముక్కల మడనూరులలో బయటపడటం జిల్లా నాయకత్వానికి తలనొప్పిగా మారినట్లు సమాచారం.

# ఇంటూరి బ్రదర్స్ ఒక్కటైనారు

**టిడిపి గెలుపుకోసం పనిచేయనున్న నేతలు**

**రాజేష్, శివరామ్‌తో మాట్లాడిన వేమిరెడ్డి**

**తొలగిన అన్ని అడ్డంకులు**

**చంద్రబాబును సిఎం చేయడం మా లక్ష్యం**

**కందుకూరు ఎమ్మెల్యే అభ్యర్థినాగేశ్వరరావు**



కందుకూరు, మేజర్‌న్యూస్: నెల్లూరు పార్లమెంట్, కందుకూరు అసెంబ్లీ స్థానాన్ని తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకోబోతుందని టిడిపి,జనసేన, బిజెపి కూటమి నెల్లూరుపార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం టిడిపికార్యాలయంలో కందుకూరుకూటమి అభ్యర్థి ఇంటూరినాగేశ్వరరావుతో కలసి ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి నెల్లూరు పార్లమెంట్ పరిధిలోప్రజలు మద్దతు పలుకుతున్నారని అలాగే కందుకూరులో ఇంటూరి నాగేశ్వరావు గెలవబోతున్నారని తెలిపారు. ఈప్రాంత ప్రజలు టిడిపి అండగా ఉన్నారని వారి సమస్యలను తొలగించి సంక్షేమం, అభివృద్ధి అందించేది తెలుగుదేశం పార్టీ అని తెలిపారు.

**దివిశివరాం,ఇంటూరి రాజేష్‌తో మాట్లాడిన వేమిరెడ్డి...**

కందుకూరు తెలుగుదేశం పార్టీలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామా లపై వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దృష్టి సారించారు. మంగళవారం ఇంటూరి రాజేష్‌తో మాట్లాడారు సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలని టిడిపికి అందరు కలసి మద్దతు పలికి కందుకూరులో గెలవాలని సూచించారు. అనంతరం దివి శివరాంను వేమిరెడ్డి కలిసి మాట్లాడారు. సాయంత్రం వేమిరెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ఇద్దరు రాజేష్ కార్యాలయానికి వెళ్లి రాజేష్‌తో చర్చించారు. వేమిరెడ్డి నాగేశ్వరరావు, రాజేష్ మద్య సయోధ్య కుదిర్చారు. ఇంటూరి బ్రదర్స్ ఒకరినొకరు చేతులు కలిపారు. ఈ సందర్భంగా వారు పలు అంశాలపై చర్చించారు. అనంతరం బయటకు వచ్చిన తరువాత నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుకోసం అందరు కలసి పనిచేసేలా నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు. చంద్రబాబునాయుడు నాడు అసెంబ్లీని గౌరవ సభకాదు కౌరవ సభ అని బయటకు వచ్చారని ఆయన ఆశయాలకు అనుగుణంగా గౌరవ సభగా మార్చేందుకు చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేందుకు అందరం కలసి పనిచేయనున్నట్లు తెలిపారు. దీంతో కందుకూరులో గత కొన్ని రోజులుగా నెలకొన్న అనిచ్ఛితిపై జరుగుతున్న ప్రచారానికి తెరపడి అందరు నేతలు తెలుగుదేశం పార్టీ గెలుపుకోసం పనిచేయనున్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రగతి

**ద్రోణాలలో జనసైనికులతో ఎమ్మెల్యే**
**ఏలూరి జనసేన ఇంచార్జ్ ఆత్మీయ సమావేశం**

మార్టూరు, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు తోనే రాష్ట్ర ప్రగతి సాధ్య మవుతుందని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి ఏలూరి సాంబశివరావు అన్నారు. మంగళవారం మార్టూరులోని 25,26 వార్డులలో ఎమ్మెల్యే ఏలూరి విస్తృత ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. యువత కు ఉద్యోగాలు లేక.. ఉద్యోగులకు జీతాలు లేక... రైతులకు సాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ఐదేళ్లలో గాయపడిన వ్యక్తికి సైతం సీఎంఆర్ఎఫ్ పథకం కింద ఒక రూపాయి కూడా



ఈ ప్రభుత్వం అందించలేదన్నారు.

**సైనికులతో ఆత్మీయ సమావేశం..**

ద్రోణాదుల గ్రామంలో జన సైనికులతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ విజయకుమార్ తో కలిసి ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి విజయం ఖాయమన్నారు. పర్చూరులో జనసైనికులు తెలుగుదేశం బిజెపి సమన్వ యంతో పనిచేయాలన్నారు. కనివిని ఎరుగుని రీతిలో అఖండ మెజారిటీతో పర్చూరులో విజయకేతనం ఎగరవేయాలని అందుకు ప్రతి ఒక్కరు కంకణ బద్ధులు కావాలన్నారు. తొలుత ద్రోణాదుల గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కొద్దిసేపు ముచ్చటిం చారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి దారుణంగా ఉందని వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కనీసం ప్రాజెక్టుల గేట్లకు గ్రీజు పెట్టలేని దుస్థితి వైసిపి ప్రభుత్వాన్ని దన్నారు. రైతుల సుభిక్షంగా ఉండాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు.

# వైకాపా పిచ్చితో ఎస్ఐ బూతు పురాణం

సూర్యప్రతినిధి, ఒంగోలు

స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల జరగాలని ఎన్నికల కమిషన్ కట్టుదిట్టమైన చర్యలు ఒక పక్క తీసుకుంటే.. నామినేషన్ వేసేందుకు వచ్చిన అభ్యర్థికి ప్రపోజర్‌పై వైకాపా తొత్తుగా ఉన్న ఓ ఎస్సై రెచ్చి పోయాడు.. నామినేషన్ కేంద్రాల వద్ద శాంతి భద్రతలు పరిరక్షించాల్సిన పోలీసులు ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా సొంత నిర్ణయాలతో ఓవర్ యాక్షన్ చేయడం.. బూతులతో విరుచుకుపడటం.. ఎన్నికల పారదర్శకత ఉందా అనే అనుమానం వ్యక్తమౌతుంది. బల్లికురవలో వైసిపి ముద్ర వేసుకున్న ఎస్సై నాగశివారెడ్డి ఎన్నికల నామినేషన్‌కు వచ్చిన వారిపై చేసిన వీరంగం ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసే వరకు వెళ్లింది. పర్చూరు ఆర్వో కార్యాలయం వద్ద విధుల్లో ఉన్న ఎస్సై నాగ శివారెడ్డి ఓవర్ యాక్షన్ చేశారు. తెలుగుదేశం పార్టీ నేతలపై దుర్భా ప్రవర్తించి దుర్భషలాడాడు. మంగళ వారం ప్రజా కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రెండో సెట్ నామినేషన్ దాఖలు చేసేందుకు పర్చూరు ఆర్వో కార్యాలయానికి వచ్చారు. అప్పటికే ఎమ్మెల్యే ఏలూరికి ప్రపోజర్‌గా పర్చూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు షంషుద్దీన్, అడ్వకేట్ కొల్లా నరేందర్ కార్యాలయంలో వేచి ఉన్నారు. అయితే ముందుగా ఎమ్మెల్యే ఏలూరి నిన్న వేసిన నామినేషన్‌కు ప్రమాణం చేసేందుకు లోపలికి వెళ్లారు. రెండో సెట్ నామినేషన్‌కు వేచి చూస్తూ తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ పర్చూరు మండల అధ్యక్షుడు షంషుద్దీన్‌పై ఎస్ఐ నాగశివారెడ్డి ఒక్కసారిగా రెచ్చిపోయారు. ఎవడ్రా నా కొడకా.. ల.. కొ...పగల... అంటూ రాసేందుకు వీలులేని విధంగా రెచ్చిపోయి ఊగిపోయారు. కేసు పెట్టి లోపల దె..... అంటూ తన వైసిపి భక్తిని చాటాడు. ఎస్ఐ దురుసు ప్రవర్తనతో అక్కడున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు నాయకులు మిన్నకుండిపోయారు. ఆర్‌ఓ కార్యాలయం వద్ద భర్తపార్టీగా ఉండి ప్రశాంతంగా ఎన్నికలకు అండగా ఉండాల్సిన ఈ ఎస్సై తీరుతో అలజడి రేగింది. టిడిపి నేతలపై ఎస్సై నాగ శివారెడ్డి వ్యవహరించిన తీరు తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షుడు, టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి ఏలూరి సాంబశివరావు అక్కడికి చేరుకున్నారు. మా పార్టీ నేత నా ప్రపోజర్ పై దురుసుగా ప్రవర్తించడం ఏంటని ప్రశ్నించారు. బూతులు ఎలా తిడుతావు.. బూతులు తిట్టే అధికారం నీకు ఎవరిచ్చారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను తుంగలో తొక్కి దుర్భాష లాడల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. ఎక్కడా కూడా ఎన్నికల నిబంధనలను విస్మరించలేదని.. తిట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. నిబంధనల ప్రకారం ఐదుగురు వెళ్లాల్సి ఉన్నా ఒక్కడినే వెళ్లానని... రోడ్డుపై నడిచే అధికారం ఎవరికి లేదా అంటూ ఎమ్మెల్యే ఏలూరి ఎస్సైని ప్రశ్నించారు. ఎస్ఐ శివారెడ్డి తన తప్పును కప్పించుకునే ప్రయత్నం చేయడంతో ఎమ్మెల్యే ఏలూరి ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్య వచ్చిందని నీతోనే మళ్లీ సమ ర్థించుకునే ప్రయత్నం చేయకంటూ హెచ్చరించారు.

**డిఎస్పీకి ఫిర్యాదు**

ఆర్వో కార్యాలయం వద్ద విధుల్లో ఉన్న డిఎస్పీ శ్రీనివాసరావుకు ఎమ్మెల్యే ఏలూరి జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. నేను ఒక పార్టీ అభ్యర్థిగా నిన్న టైంకి రాలేకపోయానని ఈరోజు ప్రమాణం చేసేందుకు వచ్చానని, నిన్న అయిదుగురు వచ్చారని ఈరోజు ఒక్కరే వెళ్లాలని మీరు సూచించిన విధంగా లోపలికి ఒక్కడినే వెళ్లానని నాతో పాటు ప్రపోజర్‌గా ఉన్న మా మండల పార్టీ అధ్యక్షుడిని ఇక్కడికి తీసుకొచ్చాను... అయితే అతను బయటే ఉన్నాడని అతన్ని మీ ఎస్ఐ నాగ శివారెడ్డి అసభ్యంగా దుర్భషలాడాడని... బెదిరించాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్తానని డిఎస్పీకి చెప్పారు. నిబంధనల ప్రకారం ఇక్కడ జరిగిన విషయాన్ని రాతపూర్వకంగా పై అధికారులకు అందజేయాలని డిఎస్పీని ఎమ్మెల్యే ఏలూరి కోరారు. తాను కూడా మీ తతంగంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానన్నారు. బాధ్యతాయుతమైన పదవులు ఉన్న ఒక ఎస్సై ఇలా ప్రవర్తించడం దారుణం అన్నారు. ఇలాంటి సంఘటన ఎన్నికల విధుల్లో మాయని మచ్చగా ఉందన్నారు. 100 శాతం ఎన్నికల నిబంధనను రాజ్యాంగాన్ని గౌరవిస్తామని బూతులు తిట్టే అధికారం ఎవరికి లేదన్నారు.

**ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం: ఎమ్మెల్యే ఏలూరి**

అభ్యర్థితో వచ్చిన ప్రపోజరెపై ఎస్ఐ నాగశివారెడ్డి అనుచిత వ్యాఖ్యలు దురుసు ప్రవర్తన పై ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఎలక్షన్ కమిషన్‌కు జిల్లా ఎస్పీకి, రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. ఎస్ఐ ప్రవర్తించిన తీరుపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

**వైసిపి ఏజెంట్‌గా ఎస్సై నాగశివారెడ్డి**

ఎన్నికల విధుల్లో ఆది నుంచి ఎస్ఐ నాగశివారెడ్డి వైసీపీ ఏజెంట్లా ప్రవర్తిస్తున్నాడని టిడిపి వర్గీయులు అంటున్నారు. ఇటీవల బల్లికురవ ఎస్సైగా పనిచేసిన ఆయన తెలుగుదేశం పార్టీ శ్రేణులపై అసహనం వ్యక్తం చేస్తూ అధికార పార్టీ ఏజెంట్లా వ్యవహరించారని వైసిపి అభ్యర్థికి 3000 మెజార్టీ వస్తుందని బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశంగా మారింది. తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుడైన ఓ వృద్ధుడిపై దారుణంగా కొట్టి తన ప్రతాపాన్ని చూపించిన సంఘటనలు ఉన్నాయి. రాజకీయ కక్ష సాధింపులు భాగంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులపై సాధారణ గొడవలను సైతం హత్యాయత్నం కేసులుగా నమోదు చేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని టిడిపి వర్గీయులు అంటున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆగ్రహానికి గురయ్యాడు. అక్కడ నుంచి విఆర్‌కు బదిలీ చేశారు. ఎన్నికల బందోబస్తు డ్యూటీపై పర్చూరు ఆర్‌ఓ కార్యాలయం (తహసీల్దార్ కార్యాలయం) వద్ద ఉన్నారు. తెలుగుదేశం పార్టీ నేతలను చూసిన వెంటనే రెచ్చిపోయి బూతులతో దండకం మొదలు పెట్టిన ఎస్సైపై చర్యలు తీసుకోవాలని టిడిపి వర్గీయులు కోరుతున్నారు.

## నాగార్జున రెడ్డి 2వ సారి నామినేషన్ దాఖలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా (మరొక సెట్) నామి నేషన్‌ను కుందురు నాగార్జున రెడ్డి దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కడప వంశీ ,రాచర్ల మం డలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు సిఆర్‌ఐ ముర ళి, తదితర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యల పరిష్కారానికై కమాండ్ కంట్రోల్ రూమ్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచా యతి ప్రజానీకానికి తెలియచేయడమే మనగా గిద్దలూరు నగర పంచాయితీ పరి ధిలో త్రాగునీటి సమస్యలను పరిష్కరిం చుటకొరకు గిద్దలూ రు నగర పంచాయతి నందు కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పా టు చేయడం జరిగినది. త్రాగునీటి సమస్యలని ఈ క్రిం ద తెలిపిన నెంబరుకు తెలియచేసిన యెడల సంబం ధిత అధికారులు ఆ సమస్యని త్వరితగతిన పరిష్కరిం చగలరన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబరు సెల్ నెం.94912 29135 కమీషనర్‌కు తెలియచేయాలన్నారు.

## వెంకట వైష్ణవి తల్లిదండ్రులకు సన్మానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: విద్యార్థులు చదువుతోపాటు సమాజం గర్వించే విధంగా ఎదగాలని గిద్దలూరు దేవాలయాల సమన్వయ కమిటీ కన్వీనర్ చేరెడ్డి ఎర్రా రెడ్డి అన్నారు. పట్టణంలో పదవి తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరచిన డి.వెంకట వైష్ణవి అభినందన సభలో ప్రసంగించారు. సోమవారం వెలువడిన పదవి తరగతి ఫలితాల్లో గిద్దలూరు పట్టణంలో నారాయణ ఉన్నత పాఠశాలలో చదువుతూన్న డి.వెంకట వైష్ణవి 595 మార్కులతో గిద్దలూరు పట్టణంలో అత్యధిక మార్కులు సాధించింది. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో పలువురు ప్రసంగించారు. నారాయణ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ రాముడు మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసి చదువులపై దృష్టి సారించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నారాయణ ఉన్నత పాఠశాల ఆర్‌ఐ షేక్ మహబూబ్, లింగారెడ్డి,రామయ్య, వైవి సుబ్బారెడ్డి, రాష్ట్ర యూత్ అధ్యక్షులు బాలు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ సీ లో మండలం లో మేఘన ప్రథమ స్థానం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: 2023-24 విద్యా సంవత్సరంలో జరిగిన పదవ తరగతి పరీక్షలలో మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామానికి చెందిన డొక్కు మేఘ న మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హైస్కూలు కరస్పాండెంట్ ఎంపీ వెంకట్రావు తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ 600 మార్కులకు గాను 585 మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేసిందన్నారు. మధ్యతరగతి వ్యవసాయ కుటుంబానికి చెందిన డొక్కు శ్రీనివాసరావు కుమార్తె మేఘన అత్యధిక మార్కులు సాధించి పాఠ శాలకు,మండలానికి,గ్రామానికి మంచి పేరు తెచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా మేఘ నను ఎంపీ వెంకట్రావు,స్థానిక మాటూరు రామారావు శాఖా గ్రంథాలయం గ్రంథాలయ అధికారి కలపాలసు భోస్ చంద్రబోస్, తూనుగుంట్ల సాయిబా బా,కుక్కల వెం కటేశ్వరరావు,డి సామ్రాజ్యమ్మ పలువురు విద్యావేత్తలు, గ్రామస్తులు మేఘనను ఈ సందర్భంగా అభినందించారు.

# డాక్టర్ అఖిలేష్ ప్రచారంతో జోష్ లో తెలుగుదేశం శ్రేణులు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం,జనసేన,బిజెపి కూటమి ప్రభుత్వంతో పేద వర్గాలకు,పలు విధాలుగా తోడ్పాటును అందించే సూపర్ సిక్స్ పథకాలు అమలవుతాయని వేమూరు నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు తనయుడు డాక్టర్ అఖిలేష్ బాబు అన్నారు. మండలంలోని పెదలంక గ్రామ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని మంగళవారం మండల పార్టీ అధ్యక్షుడు వాకా ఆనంద శేషు బాబు,వేములపల్లి జగన్నాథరావు ల ఆధ్వర్యంలో ఆయన నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ బాబు సూపర్ సిక్స్ కరపత్రాలను అందజేసి ఆ పథకాల గురించి వివరించారు.పథకాల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ తనదైన శైలిలో ప్రచారంలో దూసుకుపోతున్నారు.డాక్టర్ అఖిలేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే



అభ్యర్థిగా మాజీ మంత్రి ఆనందబాబు,ఎంపీ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణప్రసాదులకు సైకిల్ గుర్తుపై ఓటు వేసే విషయంలోనూ, ప్రజలకు చైతన్య కలిగించే విధానంలో నాయకులు, కార్యకర్తలు,భాగస్వాములు కావాలని కోరారు.చంద్రబాబు రూపొందించిన సూపర్ 6 పథకాలు ప్రజల హృదయాల్లో నాటుకుపో యాయన్నారు. ఓకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పిదప 18 ఏళ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ 15వందలు,తల్లికి వందనం క్రింద చదువుకునే ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ 15వేలు, సంవత్సరానికి ప్రతి కుటుంబానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలందరికీ ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం,రైతన్నకు ప్రతి ఎటా రూ 20వేలు ఆర్థిక సాయం,ప్రతి ఒక్క నిరుద్యోగికి నెలకు రూ 3వేలు నిరుద్యోగ భృతి,బీసీ రక్షణకు ప్రత్యేక చట్టం, రానున్న ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పన వంటి పథకాలు చంద్రబాబు ప్రకటించారని,అఖిలేష్ అన్నారు.ఈ పథకాల పట్ల ప్రతి ఒక్కరి మో ములు ఆనందం కనిపిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో మోటూరు పుణ్య శ్రీనివాసరావు,వేములపల్లి జగన్నాథ రావు,పెదలంక గ్రామ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,మహిళలు పాల్గొన్నారు.

## ఎంపీపీ మూడమంచుకు మాతృవియోగం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు మాతృమూర్తి మూడమంచు బాలమ్మ(90) సోమవారం రాత్రి స్వగ్రామమైన చెన్నపునాయునిపల్లెలో మృతిచెందారు. ఇటీవల కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడిచారు. ఈసందర్భంగా మంగళవారం కనిగిరి నియోజకవర్గ వైసిపి అభ్యర్థి దద్దాల నారాయణయాదవ్ సతీమణి దద్దాల మంజుభార్గవి, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు బాలమ్మ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లును పరామర్శించి సానుభూతి తెలిపారు. దద్దాల మంజుభార్గవి వెంట జడ్పిటిసి మేకల శ్రీనివాసులుయాదవ్, మండల వైసీపీ అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, సర్పంచులు ముత్యాల భారతినారాయణరెడ్డి, షేక్ ఖాదరబీబుజ్జి, బొట్లా చిరంజీవి, వైసిపి జిల్లా టియుసి అధ్యక్షుడు మేకల



బాలు, మాజీ జడ్పిటిసి కమ్మనేతి సుబ్బ మ్మ వెంకటేశ్వర్లు, కోఆప్షన్ సభ్యుడు పఠాన్ మహబూబ్, ఎంపిటిసి ముడుమాల నారాయణరెడ్డి, యూత్ అధ్యక్షుడు బి.రమణయ్య, హ్యూమన్ రైట్స్ గౌస్ బాషా, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

## పుస్తకానికి పట్టాభిషేకం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో పుస్తకాలకు పట్టం కట్టాలి పుస్తక పఠనం మన జీవితాల్లో భాగం కావాలి పుస్తకాలు మనల్ని ఉల్లాస పరుస్తాయి మనకు ధైర్యాన్ని ఇస్తాయి మనల్ని ఉత్తేజ పరుస్తాయి మనలో ప్రేరణ కల్గిస్తాయి జీవితాన్ని విడమర్చి చెబుతాయి పుస్తకాలకు ప్రత్యామ్నాయం లేదు. ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భ ంగా మంగళవారం భావపురి పుస్తకోద్య మ సమితి ఆధ్వర్యంలో శాఖా గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమానికి గ్రంథాయ అధి కారి శివాజీ గణేషన్ అధ్యక్షత వహిం చా రు. పిల్లలు పుస్తకాలు చదువు తామని ప్రతిజ్ఞ చేశారు.సమితి అధ్యక్షుడు డాక్టర్ పి సి సాయిబాబు, కార్యదర్శి జీవీ, నటుడు నాగేశ్వర రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నారాయణలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక భాగ్యనగర్ తోటలోని నారాయణ ఒలంపియాడ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏజీఎం ఎన్ పెద్దిరెడ్డి,కోఆర్డినేటర్స్ జగన్మోహిని, రిషిత, బ్రాంచ్ ప్రిన్సిపల్ వేదవతి, వాసంతి హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ కార్యక్రమం చిన్నారుల నృత్యాలతో అలరించాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలతో ఎలా నడుచుకోవాలి, పిల్లల భవిష్యత్తు ఎలా తీర్చిదిద్దాలి, సరైన జీవన విధానం పిల్లల ఆలవర్చుకునే విధంగా ఎలా చర్యలు తీసుకోవాలో తెలిపారు. విద్యతోపాటు నైతిక విలువలు నేర్పించడం నారా



యణ విద్యాసంస్థలను సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మెడల్స్ గ్రాడ్యుయేషన్ పట్టాలు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాపట్ల ఎంపీ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల టిడిపి పార్లమెంట్ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా జెడి శీలం, ఇండిపెండెంట్ అభ్యర్థిగా కట్టా.ఆనంద్ బాబు, ఇండిపెండెంట్ అభ్యర్థిగా దేవరపల్లి పాపారావు జిల్లా ఎన్నికల అధికారి అయిన జిల్లా కలెక్టర్ పిరంజిత్ భాషాకు నామినేషన్ దాఖలు చేశారు.

## 25న దద్దాల నామినేషన్‌ను జయప్రదం చేయండి: గుంటక



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ఈనెల 25వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు కనిగిరిలో నామినేషన్ వేస్తున్న సందర్భంగా నామినేషన్ కార్యక్రమానికి కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి రావాలని ప్రకాశం జిల్లా జడ్పిటిసిల సంఘం అధ్యక్షుడు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి మంగళవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25వ తేదీ గురువారం కనిగిరిలోని వైయస్సార్ పార్టీ కార్యాలయం నుండి నామినేషన్ వేసేందుకు ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి వెలిగండ్ల మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కనీసం 500 మంది తగకుండా పదివేల మందితో భారీగా తరలిరావాలని ఆయన తెలిపారు వేలాది మంది మండలం నుండి వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## వేమూరి రామయ్యను పరామర్శించిన కోటపాటి జనార్ధన్



పామూరు (పీసీపల్లి), మేజర్‌న్యూస్: అనారోగ్యానికి గురై కార్పొరేట్ వైద్యశాలలో మెరుగైన వైద్య సేవలు పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న తెలుగుదేశం పార్టీ పీసీపల్లి మండల అధ్యక్షులు వేమూరి రామయ్యను టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు పరామర్శించారు. వైద్యశాలలో వైద్య సేవలు పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారన్న విషయం తెలుసుకొని మంగళవారం టిడిపి నేతలతో కలిసి వేమూరి రామేశ్వరనికి వెళ్లి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని ఆకాంక్షించారు. ఇరిగినేని రవి, గుర్రం వెంకటేశ్వర్లు, కడప ఓబుల్ రెడ్డి, మూలే సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వేగేశన నామినేషన్ కు ర్యాలీగా తరలిన బాషా



కర్లపాలెం, మేజర్‌న్యూస్: తె లుగుదేశం, జనసేన ,బీజేపీ పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ మంగళ వారం వేసిన నామినేషన్ కు కర్లపాలెం మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ ఆధ్వర్య ంలో 50 ద్విచక్ర వాహనంపై తరలివెళ్లారు.ఈ సందర్భంగా బాషా మాట్లాడు తూ ఎమ్మెల్యే కాకుండానే వేగేశన నరేంద్ర వర్మ నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నార న్నారు. అటువంటి వ్యక్తి బాపట్లకు ఎంతో అవస రం ఉందన్నారు.బాపట్లకు అవినీతి రహిత పాలన నరేంద్ర వర్మకె సాధ్యమన్నారు.

# టీడీపీ పార్టీ అభ్యర్థుల విజయం కోరుతూ ప్రచారం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం,బిజెపి,జనసేన ఉమ్మడి శాసనసభ అభ్యర్థి గా మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, పార్లమెంట్ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణప్రసాద్ ల విజయం కోరుతూ భట్టిప్రోలు గ్రామంలోని తెలుగుదేశం,బిజెపి,జనసేన పార్టీ నాయకులు భట్టిప్రోలులో 17వ రోజైన మంగళవారం వాలయ్య చెట్టు వద్ద నుండి,పొన్నాడ వారి వీధి,పొందు రోడ్డు,నాయి బ్రాహ్మణ వీధి,హేమ విఠలేశ్వర స్వామి వారి వీధి తదితర ప్రాంతాలలో, భట్టిప్రోలు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ కరపత్రాలను ఓటర్లకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించి,గాడి తప్పిన రాష్ట్రాన్ని మళ్ళీ బాగు చేయాలంటే కూటమి ప్రభుత్వం ఏర్పడేందుకు సహకరించాలని కోరారు. తుఫాను ప్రభావంతో డిసెంబర్ నెలలో నష్టపోయిన రైతులకు నేటి వరకు నష్టపరిహారం అందలేదన్నారు. డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలకు చేయూతనిధులు కూడా అందలేదని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో నాయకులు బట్టు మల్లికార్జునరావు, యర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు, సంకటి ఉదయ భాస్కరరావు,కనపర్తి సుందరరావు, డొక్కు శ్రీనివాసరావులు,యడ్ల జయశీలరావు,ఆదిన తాండవ కృష్ణ,ఇర్ఫాన్ బేగ్,కౌతరపు శివ నాగేశ్వ రరావు,కుంచే శంకర్రావు,పోతన శివ నాగేశ్వరరావు, జవ్వాది సుబ్బారావు,జనసేన నాయకులు యర్రంశెట్టి రవీంద్ర, యర్రంశెట్టి శంకర్, పోతాబత్తుని వెంకటకృష్ణ, ఇంతియాజ్, కుందేటి కోట్లు,కనపర్తి రమేష్,కంభం సుధీర్,వేల్పూరి వెంకట్రావు,ఇబ్రహీం బేగ్, ఇర్ఫాన్ బేగ్,ప్రసాద్, బలిజేపల్లి అర్జునరావు,సుబ్బు,శంషుద్దీన్, యార్లగడ్డ పాండురంగారావు, పునుగుపాటి పున్నారావు, ఆదిన బసవన్నయ్య,ఆదిన తాండవ కృష్ణ, ఇంతియాజ్, కుక్కల గోపి,బడుగు సాంబశివుడు తదితర పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## వైసీపీని వీడి టీడీపీలో చేరిక



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామానికి చెందిన ఏడు కుటుంబాలు వైసీపీ వీడి టిడిపిలో చేరారు. తూర్పు కోడిగుడ్లపాడు సర్పంచ్ దారపనేని కొండబాబు ఆధ్వర్యంలో మంగళవారం కనిగిరి టిడిపి కార్యాలయంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో ఏడు కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీ రాక్షస పాలనపై విసుగు చెంది తెలుగుదేశం పార్టీలోకి రోజురోజుకు వలసలు భారీగా పెరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో సైకిల్ పాలన రావడం తధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, తూర్పు కోడిగుడ్లపాడు సర్పంచి దారపనేని కొండబాబు, ఉప సర్పంచ్ గోళ్ళ వెంకటేశ్వర్లు, తిరివీధి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన మాజీ సొసైటీ చైర్మన్ నారాయణరెడ్డి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణానికి చెందిన మండల సొసైటీ మాజీ అధ్యక్షుడు బోయళ్లనారాయణరెడ్డి కనిగిరి టీడీపీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సమక్షంలో తెలుగుదేశంలో చేరారు. మంగళవారం సిఎస్ పురంలో జరిగిన కార్యక్రమంలో నారాయణరెడ్డికి ఉగ్ర టిడిపి కండువా వేసి ఆహ్వానించి అభినందనలు తెలిపారు. అనంతరం ఉగ్ర మాట్లాడుతూ మండలంలో రానున్న ఎన్నికల్లో టీడీపీకి భారీ మెజారిటీ సాధించడానికి కృషి చేయాలని పార్టీలో తగిన గుర్తింపు ఇస్తామని సమన్వయంగా టీడీపీ గెలుపుకు కృషిచేయాలని నారాయణరెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నేడు ఉగ్రన్న నామినేషన్‌ను జయప్రదం చేయాలి



పామూరు, మేజర్‌న్యూస్: ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నామినేషన్ నేడు కనిగిరిలో భారీ జన సమీకరణాల మధ్య నామి నేషన్ కార్యక్రమం జరుగుతుందని నామినేషన్ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని పట్టణ రెండవ ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్ కోరారు. మంగళవారం ఆకుపాటి కార్యాలయం ఆకుపాటి వెం కటేష్ మిత్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ నేడు కనిగిరి టిడిపి కార్యాలయం నుంచి ఆర్డిఓ కార్యాలయం వరకు జరుగు భారీ ర్యాలీలో టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని నామినేషన్ కార్యక్రమాన్ని విజయవం తం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నీరుకట్టు రసూల్, ఆవుల నారాయణ, ఇండ్ల నరసింహ, నక్క తిరుపతయ్య, చాంద్ బాషా, బ్రహ్మ నాయుడు, జె.శ్రీను, ఎన్.వెం కటేశ్వర్లు, జె.రామాంజీ, మురళి, సుబ్రమణ్యం, రవి, వాసు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణకై ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి



మార్టూరు, మేజర్‌న్యూస్: శ్రీకారం రోటరీ కళాపరిషత్ మార్టూరు వారు ప్రజాస్వామ్య పరిరక్షణకై అందరూ ఓట్లు వేయాలి అనే కాన్సెప్ట్ తో ప్రజలకు అవేర్నెస్ ప్రోగ్రాంపై నిర్మించిన లఘు చిత్రాలను మాజీ ఎలక్షన్ కమిషనర్ ప్రస్తుత సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ప్రధాన కార్యదర్శి శ్రీ నిమ్మగడ్డ రమేష్ కుమార్ చేతుల మీదుగా గుంటూరులోని వారి కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ లఘు చిత్రాలను ఎన్నికల సమయంలో చేయాలన్న ఆలోచనతో శ్రీకారం రోటరీ కళాపరిషత్ అధ్యక్షులు కందిమళ్ల సాంబశివరావు సూచన మేరకు ఎఫర్ట్ అధినేత జె.వి. మోహన్ రావు వీటిని రూపొందించగా చిత్రీకరణ ఎస్.జయరావు చేయడం జరిగింది. ఇది చూసిన నిమ్మగడ్డ రమేష్, సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి లక్ష్మణ్ రెడ్డి, సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సభ్యులు ,అక్కడకు వచ్చిన పెద్దలు చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఒక పల్లెటూరు నుంచి ఇలాంటి ఆలోచనలతో ప్రజలలో చైతన్యం తీసుకురావడం కొర్రకై శ్రీకారం రోటరీ కళాపరిషత్ వారు ఆలోచించటం చాలా సంతోషకరమైనటువంటి విషయమని తెలియజేశారు. ఓట్లు వేయకపోతే జరిగే నష్టాన్ని తెలుసుకొని అందరూ ఓటు హక్కు వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ హక్కుల్ని కాపాడుకోవాలని శ్రీకారం అధ్యక్షులు డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు తెలియజేశారు. రోటరీ అధ్యక్షులు తాళ్లూరి సాంబశివరావు మాట్లాడుతూ కూలి పని చేసుకునే వారి నుంచి వ్యాపారాలు చేసుకునేవారు ఉన్నత వర్గాల వారు అందరూ ఓటు హక్కు వినియోగించుకున్నప్పుడే ప్రజాస్వామ్యం పరిడవిల్లుతుందని, సుపరిపాలన మనకు దక్కుతుందని తెలియజేశారు. శ్రీకారం సంస్థ కార్యదర్శి జాష్టి అనూరాధ మాట్లాడుతూ ప్రజలకు సహాయం చేసే కార్యక్రమాలలో చైతన్యం చేసే కార్యక్రమాలలో శ్రీకారం రోటరీ కళాపరిషత్, ఎఫర్ట్ సంస్థ ముందుంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ మాజీ అధ్యక్షులు శానంపూడి లక్ష్మయ్య, రోటరీ సభ్యులు మాదాల సాంబశివరావు, దొడ్డా మహేంద్ర పాల్గొన్నారు.

## 16 మంది నామినేషన్‌లు దాఖలు - ఆర్ఓ



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి శాసన సభకు ఇప్పటి వరకు 16 మంది నామినేషన్‌లు దాఖాలు చేసినట్లు ఆర్.ఓ టు వి.ఎస్ లోకేశ్వరరావు తెలిపారు. ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థిగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మూడు సెట్లు నామినేషన్‌లు దాఖాలు చేసారని ఆమె భర్త డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ఒక సెట్ నామినేషన్ వేశారని ఆర్ఓ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరుపున పుట్లూరి కొండా రెడ్డి నామినేషన్ వేశారని అన్నారు. వైకాపా తరుపున డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి మూడు నామినేషన్‌లు వేయగా ఆయన సతీమణి నందిని రెండు సెట్లు నామినేషన్‌లు దాఖాలు చేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థి మంచ మీనా మూడు సెట్లు, బి.ఎస్.పి తరుపున ఇత్తడి శివ ప్రసాద్ రెండు సెట్లు, ఇండిపెండెంట్‌గా కమ్మిశెట్టి మాలకొం డయ్య ఒక సెట్టు నామినేషన్‌లు వేసిన ట్లు ఆర్ఓ తెలిపారు. మొత్తం 16 నామి నేషన్ దాఖాలు చేసినట్లు ఆర్ఓ తెలిపారు.

## బీఎన్ సమక్షంలో 100 కుటుంబాలు చేరిక



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని రావిపాటి రాంబాబు గేస్ట్ హౌస్‌లో చీమకుర్తికి చెందిన 18వ వార్డ్ మాజీ కౌన్సెలర్ బాపతు శ్రీనివాస రెడ్డి, వీరమణి, రఫీ, బుసరపల్లి సలీమ్, 100 కుటుంబాలు వైసీపీ నుండి సంతనూతలపాడు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి ప్రియ విజయ్ కుమార్ సమక్షంలో టీడీపీలోకి చేరారు. వారికి టీడీపీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు మన్నం ప్రసాద్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందిమల్ల గంగాధరావు, కాట్రగడ్డ రమణయ్య, యడ్లపల్లి రాంబ్రహ్మం, రఫీ, షైక్ అమానుల్లా, అప్సల్లా, సూరంపల్లి హనుమంతరావు, షైక్ మోమిన్, ఉన్నం సుబ్బారావు, గొల్లపూడి కోటేశ్వరరావు, నర్రా నాగరాజు, రావిపాటి శ్రీనివాసరావు, సెక్రటరీ శేషయ్య, తెలుగు యువత బాజీ, పట్టణ టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 27న జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: వేమూరు మండలం పెరవలిపాలెం గ్రామంలో ఈనెల 27వ తేదీ నుండి పి పి ఎల్ పెరవల్లిపాలెం ప్రీమియర్ లీగ్,బి జె ఆర్ యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ (హార్డ్ టెన్నిస్ బాల్) ప్రారంభమవుతాయని నలకుర్తి సూర్య,బండారు మనోజ్,జి తేజ బాబులు మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి బహుమతి రూ 15వేలు,రెండవ బహుమతి రూ 10 వేలు,మూడవ బహుమతి రూ 7 వేలు ఉంటాయన్నారు.కమిటీ షరతులకు లోబడి పోటీలు జరుపబడతాయన్నారు. 9346698 957, 829 7542508 నెంబర్లతో సంప్రదించవలయునని వారు పేర్కొన్నారు.

## అంతర్జాతీయ ఆంగ్లబాషా దినోత్సవ వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని చెన్నపునాయునిపల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో అంతర్జాతీయ ఆంగ్లబాషా దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసిద్ధ ఆంగ్లభాష రచయిత విలియం షేక్ స్పియర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రపంచ భాష, ఉద్యోగ భాష ఆంగ్లంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని అదేవిధంగా ఆంగ్లభాషతో ప్రపంచంలో ఎక్కడికైనా వెళ్లి వివిధరంగాల్లో రాణించగలరని ప్రతివిద్యార్థి ఆంగ్లభాషకు ప్రాధాన్యత ఇచ్చి చిన్నతనం నుండి ఆంగ్లభాషపై పట్టుసాధించాలని అన్నారు. అనంతరం త్వరలో పదవీవిరమణ చేయుచున్న పి.నాగభూషణాచారి, ఆంగ్ల ఉపాద్యాయుడు షేక్ షరీఫ్ అహ్మద్‌ను పాఠశాల సిబ్బంది సన్మానించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ చాంద్ బాషా, హ్యూమన్ రైట్స్ గౌస్ బాషా, ఉపాధ్యాయ సిబ్బంది, పియంసి సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## బీసీలు రాజకీయంగా ఎదగాలి



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని బిసి సంక్షేమ సంఘం మండల సమావేశంలో అధ్యక్షులు తిరుపతి శ్రీనివాస రావు మాట్లాడుతు త్రిపురాంతకం మండలంలో రెండు సార్లు బీసీలకు ఎంపీపీ పదవులకు రిజర్వేషన్ కల్పించిన కానీ అధికారం మాత్రం అగ్రవర్ణాలకు మాత్రమేనని మం డలంలో, గ్రామాలలో ఏ ఉద్యోగం వచ్చినా బీసీలకు అవ కాశం లేకుండా చేస్తున్నారు. బీసీలకు డబ్బు సారా వేరవేసి అధికారం పొందాలని వారికి బీసీలు తలవంచరని మండల బీసీ సంఘం అధ్యక్షుడు తిరుపతి శ్రీనివాసరావు అన్నారు. బీసీలు అన్ని రంగాల్లో రాణించాలి అంటే విద్య ఎంతో అవస రమని అందుకు బీసీలు చదువుకు అత్యధిక ప్రాధాన్యత ఇ వ్వాలి, అందుకు ప్రభుత్వం పూర్తిగా సహకరించాలని శ్రీని వాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సంఘం నాయకులు మండల ప్రధాన కార్య దర్శి పిల్లి వెంకటరావు, మండల ఉపాధ్యక్షులు నల్లబోతుల వీరాంజియాదవ్, మండల కార్యవర్గ సభ్యులు వేముల బాల మస్తాన్ పాల్గొన్నారు.

# పసుపుదండు కదిలింది..కందుకూరు పులకించింది

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు పసుపుపచ్చ వనంగా మారింది.. ఈ వీధి చూసిన పసుమయంగా మారాయి..పసుపుదండు కదలికతో కందుకూరు పట్టణం పులకించినట్లు ప్రజాభిమానం వెల్లువెత్తింది... జనసంద్రం ఉప్పొంగింది. బీభత్సమైన ఎండ కాస్తున్నా, ఏమాత్రం లెక్కచేయక ఇంటూరి నాగేశ్వరరావు కోసం జనవాహిని అశేషంగా తరలివచ్చింది. దుర్మార్గ వైసీపీ ప్రభుత్వంపై దండయాత్రకు మేముసిద్ధం అనేలా... అన్ని వర్గాల ప్రజలు నామినేషన్ మహోత్సవానికి స్వచ్ఛందంగా కదిలివచ్చి ఇంటూరినాగేశ్వరరావుకు జననీరాజనం పడుతుఊ మద్దతు పలికారు....

తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి తరపున కందుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు నామినేషన్ మంగళవారం అట్టహాసంగా సాగింది. మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజల ఆశీస్సులతో సబ్ కలెక్టర్ కార్యాలయంలో మద్యాహ్నం ఆయన నామినేషన్ సమర్పించారు. నాగేశ్వరరావు భార్య సౌజన్య మరో నామినేషన్ దాఖలు చేశారు. ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ కార్యక్రమానికి హాజరయ్యారు.

**ప్రత్యేక పూజలు, ప్రార్ధనలు నిర్వహించిన ఇంటూరి......**

ఇంటూరి నాగేశ్వరరావు నామినేషన్ సందర్బంగా ఉదయం కందుకూరు మండలం మహాదేవపురం గ్రామంలో, శ్రీ అంకమ్మ తల్లికి ఇంటూరి నాగేశ్వరరావు దంపతులు మొదట పూజలు నిర్వహించారు. తరువాత పెద్దబజారులోని వినాయకుడు, రామాలయం, కన్యకా పరమేశ్వరి ఆలయం తర్వాత కనిగిరిరోడ్డులోని అయ్యప్ప, ఆంజనేయస్వామి ఆలయాల్లో నాగేశ్వరరావు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని పెద్ద మసీదులో దువా, టౌన్ చర్చిలో ప్రార్థనలు నిర్వహించారు.

**జన సంద్రంగా పార్టీ ఆఫీసు నుంచి ర్యాలీ......**

ఇంటూరి నాగేశ్వరరావు నామినేషన్ సందర్బంగా ఉదయం 9 గంటలకే పార్టీ కార్యాలయంవద్ద ప్రజల తాకిడి మొదలైంది. జనసందోహం మధ్య పదిన్నర గంటలకు నామినేషన్ ర్యాలీ మొదలైపామూరు బస్టాండ్, ఎన్టీఆర్ విగ్రహం సెంటర్, అంకమ్మ గుడి వరకు చేరుకునేసరికి మూడు గంటలకు పైగా



- ఇంటూరి నాగేశ్వరరావు నామినేషన్‌కు కందుకూరులో ఉప్పొంగిన జనసంద్రం
- అట్టహాసంగా ఇంటూరి నాగేశ్వరరావు నామినేషన్
- మండుటెండను సైతం లెక్కచేయక... వేలాదిగా తరలివచ్చి ఆశీర్వదించిన ప్రజలు
- భారీ ర్యాలీలో కదంతొక్కిన టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు
- మద్దతుగా నిలిచిన ఎంఆర్‌పిఎస్



సమయం పట్టింది. అక్కడ నాగేశ్వరరావు ఇతర నాయకులు శ్రీ అంకమ్మతల్లికి ప్రత్యేక పూజలు జరిపారు. అక్కడి నుంచి పోస్టాఫీస్ సెంటర్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు జరిగిన ర్యాలీకి జనం పోటెత్తారు. జనసేన, ఎమ్మార్పీఎస్ కార్యకర్తల నినాదాలతో హోరెత్తించారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి ఉరిమే ఉత్సాహంతో తరలివచ్చిన తెలుగుదేశం పార్టీ శ్రేణుల కేకలు, అరుపులు, ఈలలతో కందుకూరు పట్టణ వీధులన్నీ సందడిగా మారాయి. మధ్యలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జగజీవన్ రామ్ విగ్రహాలకు నాగేశ్వరరావు పూలమాలవేసి నివాళు లర్పించారు. అక్కడి నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది.

**జనసందోహంగా మారిన కందుకూరు.....**

ఇంటూరి నాగేశ్వరరావు నామినేషన్ సందర్భగా కందుకూరు పట్టణం పసుపు రంగుపూసుకున్నట్లుగా మారింది. నియోజవకర్గంలోని అన్ని మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావడంతో పట్టణంలో ఎటుచూసిన పసుపు జెండాలు రెపరెపలాడాయి. గ్రామాల నుంచి భారీగా తరలిచ్చిన పార్టీ శ్రేణులతో కందుకూరు పట్టణం నిండిపోయింది. ర్యాలీకి ముందే పార్టీ వర్గీయులు చేరుకోవడంతో కందుకూరు పసుపు పండుగ ముందస్తుగా మొదలైందనేభావన టిడిపిలో వ్యక్తమౌతుంది. ఒక వైపు ప్రచండ భానుడు సెగలురేపుతున్న పార్టీ వర్గీయులు లెక్కచేయకుండా నామినేషన్ పూర్తయ్యేంతవరకు ఆద్యాతం ఇంటూరి నాగేశ్వరరావు వెంట నడుస్తూ ముందుకు కదిలారు.



ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకురాలు కుసుమ కుమారి, పట్టణపార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు రాచగల్లు సుబ్బారావు, జనిగర్ల నాగరాజు నార్నే రోశయ్య, మాదాల లక్ష్మీనరసింహం, నియోజకవర్గ జనసేన అధ్యక్షుడు పులి మల్లికార్జునరావు, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఘట్టమనేని హరిబాబు, ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, పట్టణ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు కంద్రా మాల్యాద్రి, ఉన్నం వీరాస్వామి, చిలకపాటి మధు, చదలవాడ కొండయ్య, బెజవాడ ప్రసాద్, గొట్టిపాటి హరికృష్ణ, నాదెళ్ల వెంకట రమణయ్య, కూనం నరేంద్ర, గోచిపాతల మోషే, గుళ్ళా శ్రీను, రెబ్బవరపు మాల్యాద్రి, రాయపాటి శ్రీనివాసరావు, బండారు సోమరాజు, షేక్ నాయబ్ రసూల్, నాదెళ్ల వెంకట సుబ్బారావు, మోదడుగు వెంకటేశ్వర్లు, కొత్తూరి వెంకట సుధాకర్ , చీదెళ్ల వేణు, మద్దసాని కృష్ణ, షేక్ మున్నా, పొడపాటి మహేష్, ముచ్చు లక్ష్మీరాజ్యం, జొన్నలగడ్డ రమణమ్మ, ముచ్చు శ్రీను, సవిడిబోయిన వెంకటకృష్ణ, ముచ్చు వేణు, షేక్ సలాం, పులి నాగరాజు, జనసేన నాయకులు డేగల దొరస్వామి నాయుడు, గోకరాజు మదన్, బిజెపి నాయకులు ఉన్నం భాస్కరరావు, జొన్నాదుల రాఘవులు వరప్రసాద్, గ్రామ పార్టీల అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, వివిధ కమిటీలలో సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇంటూరి బ్రదర్స్ ఒక్కటైనారు

కందుకూరు, మేజర్‌న్యూస్: నెల్లూరు పార్లమెంట్, కందుకూరు అసెంబ్లీ స్థానాన్ని తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకోబోతుందని టిడిపి,జనసేన, బిజెపి కూటమి నెల్లూరుపార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం టిడిపికార్యాలయంలో కందుకూరుకూటమి అభ్యర్థి ఇంటూరినాగేశ్వరరావుతో కలసి ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి నెల్లూరు పార్లమెంట్ పరిధిలోప్రజలు మద్దతు పలుకుతున్నారని అలాగే కందుకూరులో ఇంటూరి నాగేశ్వరావు గెలవబోతున్నారని తెలిపారు. ఈప్రాంత ప్రజలు టిడిపి అండగా ఉన్నారని వారి సమస్యలను తొలగించి సంక్షేమం, అభివృద్ధి అందించేది తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరు ప్రాంతం అభివృద్ధి, చంద్రబాబు ఆశయ సాధన కోసం పనిచేస్తామని తెలిపారు. పెద్దల సహకారంతో ఈ ప్రాంతానికి అభివృద్ధి చేసేందుకు రాజకీయాల్లోవచ్చాము కాని తప్పులు చేసేందుకు కాదు అని నాకు దివి కుటుంబం అంటే గౌరవం అని అన్నారు. అదే గౌరవాన్ని కొనసాగిస్తామన్నారు.



**దివి శివరాం అంటే తమకు గౌరవమని**

**దివిశివరాం,ఇంటూరి రాజేష్‌తో మాట్లాడిన వేమిరెడ్డి....**

కందుకూరు తెలుగుదేశం పార్టీలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలపై వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దృష్టి సారించారు. మంగళవారం ఇంటూరి రాజేష్‌తో మాట్లాడారు సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలని టిడిపికి అందరు కలసి మద్దతు పలికి కందుకూరులో గెలవాలని సూచించారు. అనంతరం దివి శివరాంను వేమిరెడ్డి కలిసి మాట్లాడారు. సాయంత్రం వేమిరెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ఇద్దరు రాజేష్ కార్యాలయానికి వెళ్లి రాజేష్‌తో చర్చించారు. వేమిరెడ్డి నాగేశ్వరరావు, రాజేష్ మద్ద సయోధ్య కుదిర్చారు. ఇంటూరి బ్రదర్స్ ఒకరినొకరు చేతులు కలిపారు. ఈ సందర్బంగా వారు పలు అంశాలపై చర్చించారు. అనంతరం బయటకు వచ్చిన తరువాత నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుకోసం అందరు కలసి పనిచేసేలా నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు. చంద్రబాబునాయుడు నాడు అసెంబ్లీని గౌరవ సభకాదు కౌరవ సభ అని బయటకు వచ్చారని ఆయన ఆశయాలకు అనుగుణంగా గౌరవ సభగా మార్చేందుకు చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేందుకు అందరం కలసి పనిచేయనున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేయస్సు కోసం తాను,దివి శివరాం, రాజేష్ అందరు కలసి పనిచేస్తామని తెలిపారు. దీంతో కందుకూరులో గత కొన్ని రోజులుగా నెలకొన్న అనిచ్ఛితిపై జరుగుతున్న ప్రచారానికి తెరపడి అందరు నేతలు తెలుగుదేశం పార్టీ గెలుపుకోసం పనిచేయనున్నారు.

# అన్ని వర్గాలకు సమన్యాయం తెదేపాతోనే సాధ్యం

## 17వ వార్డులో కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ ఎన్నికల ప్రచారం

అద్దంకి, మేజర్ న్యూస్: అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరగాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యపడుతుందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పట్టణంలోని 17వ వార్డులో మంగళవారం సాయంత్రం ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెదేపా మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెదేపా అధికారంలోకి రాగానే అన్ని రకాల సమస్యలు పరిష్కరిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా పోటీ చేస్తున్న కృష్ణప్రసాద్ ను ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట తప్పితే ఓటు వెయ్యొద్దని పదేపదే మైకుల ముందు ఊదరగొట్టే జగన్ రెడ్డి మద్యపాన నిషేధం, ప్రత్యేక హోదా, సిపిఎస్ రద్దు, విచ్చలవిడి కరెంటు చార్జీలు, జాబ్ క్యాలెండర్ లేకపోవడం, డీఎస్సీ విడుదల





చేయకపోవడం వంటి ఎన్నో హామీలను నెరవేర్చని జగన్ రెడ్డికి ఓట్లు అడిగే హక్కు ఉందా అని ప్రశ్నించారు. ఐదు సంవత్సరాల పాలనలో 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచాడని ధ్వజమెత్తారు. తెదేపా హయాంలో ఏనాడూ కరెంటు చార్జీలు పెంచలేదన్నారు. కూటమి వచ్చిన వెంటనే నిరుద్యోగ



యువతీ యువకుల కోసం డీఎస్సీ పై మొదటి సంతకం పెడతానని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని చెప్పారు. మధ్య నిషేధం చేస్తానన్న జగన్ మాట తప్పి మద్యం రేట్లను విపరీతముగా పెంచి ప్రజల డబ్బును జలగలా మింగేస్తున్నాడని, టీ కొట్లు, తోపుడు బండ్లు సైతం ఆన్లైన్ నగదు లావాదేవీలు జరుగుతుంటే మద్యం దుకాణాలలో మాత్రం సేవలు పెట్టలేదంటే ప్రజలు గ్రహించాలన్నారు. రాష్ట్రాన్ని జగన్ రెడ్డి దోచుకుంటున్నాడని అతని చేతుల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అందుకోసం బిజెపి టిడిపి జనసేన పార్టీల ఉమ్మడి కూటమి అభ్యర్థులకు ఓటు వేసి మళ్లీ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో మొదటి స్థానంలో ఉండేలా తీర్చిదిద్దే అవకాశాన్ని టిడిపికి ఇవ్వాలని అన్నారు. అన్ని వర్గాలకు సమన్యాయం జరిగే విధంగా సూపర్ సిక్స్ పథకాలను తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా బీజేపీ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.





# శాస్త్రోక్తంగా శ్రీ హరిహర క్షేత్రం మహాపూర్ణాహుతి, మహా కుంభాభిషేకం

**స్వాత్మానందేంద్ర సరస్వతి చేతుల మీదుగా నిర్వహణ**

**పాల్గొన్న మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, కుటుంబ సభ్యులు**

**నయన మనోహరంగా నగరోత్సవం, భక్తజన సందోహం**



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న 18వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విశాఖ శారదా పీఠం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ జగద్గురువు శంకరా చార్య స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి వారి అనుజ్ఞ తో శారదాపీఠం ఉత్తరాధికారి శ్రీశ్రీశ్రీ స్వాత్మనందేంద్ర సరస్వతి స్వామి అధ్వర్యంలో 22 నుండి ప్రారంభమైన 23వరకు 18వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా ముగిశాయి. మంగళవారం ఉదయం శ్రీ హరిహర సుత అయ్యప్పస్వామి, శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి, శ్రీ వాసవి కన్యాకా పరమేశ్వరి, శ్రీ పార్వతి సమేత నగరేశ్వర స్వామి వార్లకు విశేష అభిషేకాలు, గణపతి పూజ, విశ్వక్షేన ఆరాధన, మహా మూల మంత్రం, మండపారాధన, ప్రధాన కలశ పూజలు విశాఖ శారదా పీఠం వేద పండితులు దీక్షితులు బృందంతో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులను, శిద్దా పాండురంగారావు దంపతులను ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా పెద్ద బాబు, శిద్దా బాలాజీ దంపతులు క్షేత్రంలో కొలువై ఉన్న సకల దేవతలకు విశేష పూజలు నిర్వహించి స్వామి వారి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం శ్రీ శ్రీ శ్రీ స్మాత్మా నందేంద్ర మహా స్వామి శిద్దా రాఘవరావు దంపతులకు, శిద్దా వెంకటేశ్వర్లు, శిద్దా పాండురంగారావు దంపతులకు, శిద్దా పెద్ద బాబు దంపతులు, శిద్దా సూర్యప్రకాశరావు, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, చీమకుర్తి కోటిలింగం దంపతులకు, శిద్దా బాలాజీ దంపతులకు, ఎం.శివరామ్ దంపతులకు, బొమ్మిశెట్టి కిరణ్, వైసీపీ నాయకులు మారం వెంకారెడ్డిలకు ఆశీర్వాదాలతో పాటుగా అమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందచేశారు. శిద్దా వెంకటేశ్వర్లు,వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు భోజన సదుపాయాలు కల్పించారు. సాయంత్రం జరిగిన శ్రీ హరిహర క్షేత్రం శ్రీ అయ్యప్పస్వామి, శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామీ, శ్రీ వాసవి కన్యాకా పరమేశ్వరి అమ్మవారు, శ్రీ పార్వతి సమేత నగరేశ్వర స్వామి నగరోత్సవం నయనా నందకరంగా సాగింది. శిద్దా కుటుంబ సభ్యులు, ఉదయ్ మారం వెంకరెడ్డి, చలువాది భదరి నారాయణ గోల్డెన్ గ్రానైట్ ఏ,గిరి గ్రానైట్ రంగాలకు చెందిన ప్రముఖులు, దర్శి, ఒంగోలు, కందుకూరు, మార్కాపురానికి చెందిన ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

# చీకట్లో యువత భవిష్యత్తు : ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: జగన్ పాలనలో ప్రధాన బాధితులు యువతే అని గిద్దలూరు టీడీపీ ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి వైసీపీ పాలనపై ప్రెస్ మీట్ నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్టంలో చదువుకున్న యువత జీవితాల్లో చీకట్లు తప్ప ఒక్క డిఎస్సీకి దిక్కు లేదని, పోలీసుల ఉద్యోగాలు భర్తీకాలేదని, రాష్టంలో పెట్టుబడులు లేవని తెదేపా ప్రభుత్వంలో రాష్ట్రానికి పరిశ్రమలు తెస్తే జగన్ రాష్టంలో మాఫియా తెచ్చాడని, టీడీపీ ప్రభుత్వం పెట్టుబడులు తెస్తే, జగన్ ప్రభుత్వ టెర్రరిజం తెచ్చి కంపెనీలను తరిమేశాడన్నారు. చంద్ర బాబు యువతకు ఉద్యోగాలు ఇస్తే జగన్ గంజాయి తెచ్చి యువత జీవితాలను నాశనం చేసాడని, టీడీపీ ఇచ్చినవి టీచర్ ఉద్యోగాలని జగన్ ఇచ్చినవి వాలంటీర్ ఉద్యోగాలు, మటన్ మార్ట్ ఉద్యోగాలన్నారు. రాష్టంలో జగన్ రెడ్డి పాలనలో మోసపోయిన యువత వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు సంసిద్ధమయ్యారన్నారు.



# ప్రకృతి వ్యవసాయాన్ని పరిశీలించిన కేంద్ర బృందం

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : రైతు సాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ పకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సుభాషిని ఆధ్వర్యంలో రైతు సాధికార సంస్థ రాష్ట్ర కార్యాలయం నుంచి వచ్చిన డాక్టర్ రాజగోపాల్, సత్య నారాయణ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ హర్ష మండలంలోని నంబూరు జయమ్మ సాగు చేస్తున్న నిరంతర కూరగాయల సాగును పరిశీలించడం అక్కడ వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పద్ధతి సాగు వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకున్నారు. గమళ్ళ పాలెం గ్రామంలో అమృత అనే మహిళ సాగు చేస్తున్న కిచెన్ గార్డెన్ చూడడం జరిగింది. ఈతముక్కల గ్రామంలో వెంకటేశ్వర కాలనీలోని అంగన్వాడి సెంటర్‌లో అక్కడ పకృతి వ్యవసాయం విభాగం ద్వారా అమలు చేస్తున్న కిచెన్ గార్డెన్, గర్భవతి, పిల్లలకు అందించే ప్రకృతి వ్యవసాయ పౌష్టి పదార్థాల గురించి, వాష్ ప్రోగ్రాం, గురించి అంగన్వాడి సెంటర్లోని టీచర్ ఆయాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అదే విధంగా ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల అందించే కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సర్వేను కూడా వారు చూడడం జరిగింది. అదే విధంగా పాదర్తి గ్రామంలో పావని న్యూట్రి గార్డెన్ నీ చూడడం జరిగింది. మండలంలో పనిచేస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అందరకీ సమావేశం ఏర్పాటు చేసి జరుగుతున్న వివిధ కార్యక్రమాల గురించి క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వికాస్ రెడ్డి, మహేష్ రెడ్డి నరసింహులు, కొట్టం రెడ్డప్ప, హెల్త్ అండ్ న్యూట్రిషన్ యల్లమ్మ, పకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# మాగుంట విజయ్‌రెడ్డికి కన్నీటి వీడ్కోలు

**- అంతిమ యాత్రలో మాగుంట కుటుంబ సభ్యులు**





ఒంగోలు, మేజర్‌న్యూస్ : మాగుంట విజయ్‌రెడ్డికి కన్నీటి వీడ్కోలు పలికారు. మంగళవారం నెల్లూరులోని మాగుంట స్వగృహంలో అంతిమ సంస్కారాలు, అంతిమ యాత్రలో మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మాగుంట సుబ్బరామ రెడ్డి, మనవడు సుబ్బరామ రెడ్డి, మాగుంట రాఘవ రెడ్డి, మాగుంట నిఖిల్ రెడ్డి, మాగుంట పార్వతమ్మ, కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు. చివరి చూపుకు వచ్చిన ప్రముఖులు, ప్రజాప్రతినిధులు మాగుంట విజయ్‌రెడ్డికి ఘన నివాళులర్పించారు.

# పది పరీక్షా ఫలితాల్లో ప్రకాశం జిల్లా నారాయణ విద్యా సంస్థల విజయ దుందుభి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పది ఫలితాల్లో నారాయణ విద్యాసంస్థలు 593 మార్కులను ఇద్దరు విద్యార్థులు సాధించారు. 590 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 15 మంది ఉన్నారు. ప్రకాశం జిల్లా నారాయణ విద్యాసంస్థల అత్యధిక సగటు మార్కులు 530, 100 శాతం ఉత్తీర్ణతను సాధించిన సందర్భంగా ప్రకాశం జిల్లా నారాయణ విద్యాసంస్థల ఏజీఎం పెద్దిరెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో 599 మార్కులు, జిల్లాస్థాయిలో 593 మార్కులు సాధించడం అనేది ఎంతో గర్వకారణమని తెలియజేశారు. ఈ విజయం పొందడంలో ప్రధానంగా చక్కటి ప్రణాళిక, ఉపాధ్యాయుల పర్యవేక్షణతో పాటు మా విద్యార్థిని విద్యార్థుల కృషి తల్లిదండ్రుల సహకారం కూడా ఈ విజయంలో ఎంతగానో తోడ్పడ్డాయని సగర్వంగా తెలియజేస్తూ అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను వారి తల్లిదండ్రులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, నారాయణ విద్యాసంస్థల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జలకళ పథకాన్ని కాగితాల్లోనే అమలు చేసిన చేతకాని జగన్ రెడ్డి ప్రభుత్వం :కమల కిషోర్



బల్లికురవ మేజర్ న్యూస్:బల్లికురవ గ్రామంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ కు మద్దతుగా మంగళవారం గొట్టిపాటి కమల కిషోర్(బాబి) ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యాన్ని తీసుకొచ్చామని జగన్ రెడ్డి గొప్పలు చెప్పారని నిధుల కొరతతో పంచాయతీల్లో కరవు రాజ్యమేలుతోందని రాష్ట్ర ప్రభుత్వం నిధుల్ని దారి మళ్లించడంతో పంచాయతీలు పడుతున్న తిప్పలు అన్నీఇన్నీ కావన్నారు. ఆర్థిక సంఘం నిధులన్నీ మళ్లించేసి గ్రామాలను మురికి కూపాలుగా తయారు చేసారని ఆగ్రహం వ్యక్తంచేశారు.వైకాపా రైతు ప్రభుత్వమని, తాను పేదల పక్షపాతి నని ప్రతి సభలోనూ జగన్ రెడ్డి ఊదర గొడతారు కానీ వాస్తవ మేమిటంటే జగన్ సర్కార్ రైతులకు సరైన సమయానికి సాగునీరు అందించలేక పోతోంది. దీంతో సాగు నీరు అందక పంటలన్నీ ఎండి పోతున్నాయంటూ అన్నదాతలు అల్లాడి పోతున్నారు. పెట్టు బడంతా బూడిదలో పోసిన పన్నీరవుతుందని రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాష్ట్రం బాగుపడదని అన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టడం లాభమని చెప్పడం జగన్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు.వ్యవసాయ మోటార్లకు మీటర్ల బిగింపు పై ఆరోజు విషప్రచారం చేసిన జగన్ రెడ్డి... ఈరోజు అవే మీటర్లు రైతులకు మేలుచేస్తాయనడం హాస్యాస్పదమని అన్నారు.అన్న నందమూరి తారకరామారావు హయాంలో తెలుగుదేశం పాలనలో హార్స్ పవర్ కి 50 రూపాయల స్లాబ్ విధానం తీసుకురావడం వలన మెట్ట రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడింది. ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తెలుగుదేశంపార్టీ హయాంలో అద్దంకి నియోజకవర్గంలోని సన్న,చిన్నకారు రైతులకు దాదాపు 4500పైచిలుకు జలసిరిబోర్లు వేయించి రైతులకు దన్నుగా నిలిచారన్నారు.జగన్ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే అమలులో ఉన్న ఎన్టీఆర్ జలసిరి పథకాన్ని రద్దు చేసి రైతులకు తీరని ద్రోహం చేశాడని చెప్పారు. రైతులకు ఉచితంగానే బోర్లు వేసేందుకు నియోజకవర్గానికి ఒక బోరు బండి కేటాయిస్తానని అసెంబ్లీ సాక్షిగా సీఎం ఇచ్చిన హామీ ఆచరణలో ఎక్కడ? వైఎస్సార్ జలకళ పేరుతో 2లక్షల బోర్లు వేస్తామని ప్రగల్భాలు పలికి చివరకు కాగితాల్లోనే పథకం అమలు చేసిన చేతకాని ప్రభుత్వమని ఆగ్రహం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మళ్లీ జగనన్న ప్రభుత్వాన్ని స్థాపించుకుందాం: మంత్రి సురేష్



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: వైసీపీ అధికారంలో ప్రజలకు మంచి జరిగి ఉంటే రాబోయే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కంకణం కట్టాలమ్మ అంటూ రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి కొండేపి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని నందనవనం గ్రామంలో ఆ గ్రామ సొసైటీ ప్రెసిడెంట్ కె.మధుసూదన్ రావు కలిసి ఈ గ్రామంలో ఎన్ని ఓట్లు ఉన్నాయి అందులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓట్లు ఎన్ని గత అసెంబ్లీ ఎన్నికలు ఓట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎన్ని ఓట్లు వచ్చాయని మన ఓట్లు తగ్గడం వల్ల కారణాలు ఏమిటి? మళ్లీ పెరగడం ఏ విధంగా కష్టపడితే పని చేస్తే ఓట్లు వచ్చే విధంగా జగనన్న ఇప్పటివరకు చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు వద్దకు వెళ్లి అవగాహన కల్పించేందుకు నేను కూడా మీతో పాటు వస్తా నీతో పాటు పని చేస్తా మీతో పాటు తింటా కానీ పార్టీ కోసం పని చేద్దాం అంటూ ఆప్యాయతంగా ప్రజలకు మాట్లాడటం ప్రజలు సరే అంటూ సిద్ధమయ్యారు. మేము సిద్ధమే మీరు సిద్ధమా అంటూ మంత్రి చెప్పడంతో మేమంతా మీ అడుగుజాడల్లో నడుస్తామన్నా అంటూ ప్రజలు చెప్పడంతో మీ ఉత్సవం చూస్తుంటే 2024లో మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మళ్ళీ అవడం ఖాయం అంటూ ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకుడు బత్తిన మదన్ మనోహర్, మండల ఉపాధ్యక్షులు దుంప అనిల్ కుమార్ రెడ్డి, మండల జేసీసీ కన్వీనర్ టి.రామచంద్రయ్య, మండల సీనియర్ నాయకుడు పిన్నిక శ్రీనివాసులు, జరుమల్లి సర్పంచ్ కే.పున్నారావు, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు కే.ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## నామినేషన్, ఆత్మీయ సమ్మేళనానికి దేవకి ఆహ్వానం



కనిగిరి, మేజర్‌న్యూస్: ఈనెల 25వ తేదీన వైసీపి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ నామినేషన్, 28న కనిగిరి పవిత్ర కళ్యాణ మండపం నందు రాత్రి 6.30 నిమిషాలకు జరుగుతున్న ఆర్యవైశ్య సమ్మేళన కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరు కావాలని వాసవీ సత్రాల సముదాయ అధ్యక్షులు దేవకీ వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం కనిగిరి పట్టణంలోని ప్రతి గడప గడపకు వెళ్లి ప్రతి ఒక్క ఆర్యవైశ్య సోదర, సోదరీ మణులను ఆత్మీయ సమ్మేళనంకు వైశ్య సోదరు లను వాసవి సత్రాల సమదాయ అధ్యక్షులు దేవకీ వెంక టేశ్వర్లు, ఆర్యవైశ్య సంఘం వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవస్థానం అధ్యక్షులు దేవకి శ్రీనివాసులు, దేవకి రాజీవ్, తాళ్లూరి చెంగాలయ్య, మామిడి రమేష్, మాదాల సుబ్బారావు, అయితా సుబ్బయ్య, తాళ్లూరి రామసుబ్బయ్య, పేరూరి రామకృష్ణ, కనుమరులపూడి లక్ష్మీ మోహన్, దేవకి సత్యవతి, బచ్చు వెంగళరావు గుప్తా, గొంట్ల మల్లికార్జున్ గంగిశెట్టి అల్లూరి సత్యం, బాదం సత్యనారాయణ, కారం శెట్టి సుబ్రహ్మణ్యం, పైడిమర్రి సుబ్బు, తదితరులు ఆహ్వానించారు.

## ఉగ్ర నామినేషన్‌ను విజయవంతం చేయండి



కనిగిరి, మేజర్‌న్యూస్: టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి భారీగా తరలి రావాలని ఒంగోలు పార్లమెంట్ టీడిపి అధికార ప్రతినిధి తమ్మనేని వెంకటరెడ్డి కోరారు. 24న ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నామినేషన్ వేస్తారని ఈ సంధర్భంగా పట్టణంలోని అమరావతి గ్రౌండ్ నుండి ఆర్డీఓ కార్యాల యం వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. టీడీపి, జనసేన, బిజేపి నాయకులు, కార్య కర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## వైసీపీ జోరుగా ఎన్నికల ప్రచారం



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని అమ్మవారి శాల నుంచి విస్తృతంగా ఎన్నికల ప్రచారం పర్యటిస్తూ మహిళల అందరినీ కలుస్తూ వారి సమస్యలు వింటూ వారికి ఏ కష్టం వచ్చినా నేను ఉన్నానని అందరికీ భరోసా ఇస్తూ వారి యోగక్షేమాలు కనుక్కుంటూ అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ అత్యంత విజయవంతంగా ప్రచార కార్యక్రమాన్ని కేపి.నాగార్జున రెడ్డి సతీమణి కేపీ. కల్పనా రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో కుందురు కృష్ణ మోహన్ రెడ్డి సతీమణి కోమలత అక్క, నాగార్జునన్న అక్కలు పద్మక్క, అరుణ అక్కకు అభినందనలు తెలియజేస్తూ ప్రసారం జోరుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బేస్తవారిపేట ఎంపీపీ వేగనాటి ఓసురారెడ్డి, జెడ్పిటిసి రాజయ్య, మండల అధ్యక్షుడు కొండ రఘునాథ రెడ్డి, జేఏసీ కన్వీనర్ శర్మ, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకులు బొంత లక్ష్మణ్, మండల వైయస్సార్ సీపీ నాయకులు, వైయస్సార్ సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన ఆణుమల్లిపేట యువకులు

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలం అనుమల్లిపేటలో ఫస్ట్ టైం ఓటును వినియోగించుకొను యువత చీరాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్యకు మద్దతు తెలిపి పార్టీలో చేరారు. వారిని యువ నాయకులు మహేంద్ర నాథ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోవు ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు.

# జగనన్నతోనే పేదలకు: న్యాయం ఆదిమూలపు



టంగుటూరు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి జగనన్నతోనే రాష్ట్రంలోని పేదలకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర పుర పాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండేపి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. మండలంలోని ఎం.నిడమనూరు గ్రామంలో మంగళవారం రాత్రి జరిగినపల్లె పల్లెకు సిద్ధంఅనే ఎన్నికల కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు ముఖ్యమంత్రి జగనన్న రాజకీయంగా రాజ్యాంగ పదవులు అవకాశం కల్పించారని తెలిపారు.అలాగే వారికిఆర్థి కంగా ఎదగటానికిసంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిరాజకీయ మధ్య వర్తులు లేకుండా నేరుగా లబ్ధిదారుల అకౌంట్లోకి నిధులు జమ చేసిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నకే దక్కుతుందని తెలిపారు. కొండేపి నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికలలో కొండేపి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఒంగోలు పార్లమెంటు వైకాపా అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవి రెడ్డి భాస్కర రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి చంద్ర బాబుని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఎం.నిడ మనూరు గ్రామ ప్రజలకు మంత్రి సురేష్ తెలిపారు. ఈ కా ర్యక్రమంలో ఎమ్మెల్సీ పోతుల సునీత, జడ్పిటిసి అరుణ, ఎంపీటీసీ చిన్నమ్మాయి, నాయకులు రమణారెడ్డి తోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# 38 కుటుంబాలు టీడీపీలో చేరిక



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గంలో వలసల పర్వం కొనసాగుతున్నది. పామూరు పట్టణానికి చెందిన 12 కుటుంబాలు, వెలిగండ్ల మండలం ఇమ్మడిచెరువు పంచాయితీ పాపాయపల్లికి చెందిన 19 కుటుంబాలు, పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడుకు చెందిన 7 కుటుంబాలు వైసీపి వీడి టీడీపీ ఎమ్యెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో మంగళవారం టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఉగ్ర నరసింహారెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని అన్నారు. వైసీపి పాలనలో అరాచకాలు అక్రమాలు తప్పా అభివృద్ధి జరగలేదన్నారు. వైసీపి రాక్షస పాలన భరించలేక టిడిపిలో చేరుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు సీఎం కావాల్సిన అవసరం ఉందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను, ఎంపీ మాగుంటను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్యామల కాశిరెడ్డి, ఎమ్.వెంకట రెడ్డి, పిడుగు శ్రీను, వాయినేని రాఘవ, ఆర్ ఆర్ రఫి, మొబీనా మౌలాలి, నాయబ్ రసూల్, గోళ్ళ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం



దర్శి, మేజర్‌న్యూస్: టిడిపితోనే అభివృద్ధి, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావాలంటే చంద్రబాబుతోనే సాధ్యం అని ప్రజలు నమ్ముతున్నారని జగన్ నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సోదరుడు గొట్టిపాటి భరత్ అన్నారు. మండలంలోని రాజంపల్లి గ్రామానికి చెందిన పలువురు వై.సి.పిని వీడి గొట్టిపాటి భరత్ సమక్షంలో టిడిపిలో చేరారు. దర్శి నియోజకవర్గంలోని ప్రజలు గొట్టిపాటి కుటుంబం పట్ల చూపుతున్న ప్రేమ, అభిమానాలు మరువలేనివని అన్నారు. గొట్టిపాటి కుటుంబం గత 40 సంవత్సరాలు నుండి ప్రజా సేవకే అంకితం అయ్యిందని అన్నారు. దర్శి లోని టీడీపీ, జనసేన బిజెపి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి నివాసం వద్ద యువనాయకుడు గొట్టిపాటి భరత్ సమక్షంలో వైసీపీ ని వీడి దర్శి మండలం, రాజంపల్లి గ్రామంలో వాలంటీర్‌గా పనిచేస్తున్న పోతిపోగు సురేష్, రాజంపల్లి వైసీపీ నాయకుడు బండారు ప్రసాద్ తెలుగుదేశం పార్టీ లో భరత్ సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో రాజంపల్లి గ్రామ టీడీపీ అధ్యక్షులు దామా గురువారావు, దామా కృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# నలుగురు నడిచే బాటను ఆక్రమించిన బిల్డర్



బాపట్ల టౌన్ మేజర్ న్యూస్ బాపట్ల పట్టణం శృంగారపురం సిబిజెడ్ పక్క సందులో నలుగురు నడిచే బాటను తప్పుడు పత్రాలు చూపించి రిజిస్ట్రేషన్లు చేపించుకొని గోడలు కట్టిన వైనం. దానికి ముందుగా ఉన్న సందు 30 సంవత్సరాల క్రిం దట టౌన్ ప్లానింగ్ అధికారి ఇదే విధంగా ఆక్రమించుకొని గోడ కట్టేశాడు దానిపై స్థానికులు కోర్టులో పోరాడిగా అధికార బలంతో అంగ బలంతో స్టే తెచ్చుకొని ఇప్పటికీ నిర్మూలిం చలేదు ఆ గోడ కట్టిన అనంతరం ఆ టౌన్ ప్లానింగ్ అధికా రికి పక్షవాతం వచ్చి ఆరోగ్యం క్షీణించి చనిపోయాడు. నలు గురు నడిచే బాటలో ఇలాంటి పనులు చేస్తే అలాగే జరుగు తుందని స్థానిక ప్రజలు చెప్పుకు ంటున్నారు. ఏదేమైనాప్పటికీ అధికారులు స్పందించి అది సక్రమమా అక్రమమా అని తేల్చాల్సిన బాధ్యత ఉంది కాబట్టి కాగితాలు తనిఖీ చేయాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. ఇదేవిధంగా పక్క సందు కూడా గోళ్లు కట్టేశారు ఆ సందులోకి అంబులెన్స్ రావాలన్నా రాలేని పరిస్థితి ప్రమాదం ఎప్పుడు ఎక్కడ ఎవరికి జరుగుతుందో తెలియదు కనుక ఆ అక్రమాలను తొలగించి ప్రజల సౌకర్యార్థం అధికారులు ముందుకు రావాలని పరిపాలన విధానం సార్థకం చేయాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## నరేంద్ర వర్మకు మద్దతుగా కదిలిన పసుపు దండు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ టీడీపీ ,జనసేన ,బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ నామినేషన్ కు కర్లపాలెం మండలం నలుమూలల గ్రామాల నుంచి వచ్చిన వేలాదిమంది కార్యకర్తలతో కర్లపాలెం ఐలాండ్ సెంటర్ పసుపు మయంగా మారింది.టీడీపీ జెండాలు చేతబూని నరేంద్ర వర్మకు జేజేలు పలుకుతూ వందలాది ద్విచక్ర వాహనాలతో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వెళ్లారు. యాజలి నుంచి సత్యవతి పేట వరకు జాతీయ రహదారికి ఇరువైపులా వందలాది మంది ప్రజలు బారులు తీరి స్వాగతం పలికారు. కర్లపాలెం సెంటర్లో టీడీపీ నాయకులు వై భూపతిరావు, నక్కల వెంకటస్వామి ,పిట్ల వేణుగోపాల్ రెడ్డి, గుంపుల కన్నయ్య,పఠాన్ అహ్మద్ బాష ,షేక్ బాజి ,పిట్ల వసంతరెడ్డి ఆధ్వర్యంలో అనుచరులు నరేంద్ర వర్మ నామినేషన్ కు తరలివెళ్లారు. నల్లమోతు వారిపాలెం జాతీయ రహదారి వద్ద బీసాబత్తుని గోపి గజమాలతో నరేంద్ర వర్మకు స్వాగతం పలికారు.

## ప్రజా సేవకే గొట్టిపాటి కుటుంబం అంకితం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ప్రజాసేవకే గొట్టిపాటి కుటంబం అంకితం అయిందని మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంత రావు సోదరుడు రాంబాబు అన్నారు. ముండ్లమూరు మండలంలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ప్రజలు చూ పు టిడిపి వైపేనని అన్నారు. దర్శి ఎన్.డిఎ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపా టి లక్ష్మి విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ముండ్లమూరు మండల ంలోని ప్రజలను కలుస్తుంటే మా కు టుంబ సభ్యులను కలిసినట్టువు దాని అన్నారు. గొట్టిపాటి కుటంబంపై ఉన్నా అభిమానం ఎన్నటికీ తీర్చుకోలేం దని అన్నారు. గొట్టిపాటి రాంబాబు, భరత్ ఆధ్వర్యంలో 50 కుటంబాలు టిడిపిలో చేరారు.

## ముత్తుముల సమక్షంలో కాశిరెడ్డి చేరిక

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎదురు దెబ్బ తగిలింది. పట్టణానికి చెందిన వైసిపి ముఖ్య నాయకుడు దప్పిలి కాశిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెబుతూ టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి టిడిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మే 13న జరిగే ఎన్నికల్లో అశోక్ రెడ్డి విజయం కోసం కృషి చేస్తానన్నారు.



## కాటమాలకి ఉగాది ఉత్తమ సేవారత్న అవార్డు

కంభం, మేజర్‌న్యూస్: విజయవాడలో మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం బాలోత్సవ భవన్లో సర్వ జన మందిర్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో ఉగాది ఉత్తమ సేవా రత్న అవార్డ్స్ కార్య క్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షెడ్యూల్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు కాడమల చెన్నకేశవులు పాల్గొన్నారు. ఆయనకు ఉగాది ఉత్తమ సేవా రత్న అవార్డు ఇచ్చి మోమెంట్, సర్టిఫికెట్‌తో శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి నలుమూలల నుండి జర్నలిస్టులు స్వచ్ఛందంగా నిజాయితీగా సేవా కార్యక్రమాలు చేసే వారు అలాగే సర్వజన మందిర్ సేవా సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్స్ డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ వెంకటలక్ష్మి అవార్డులు ప్రదానం చేశారు.



## శ్రీ కావ్య స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీకావ్య స్కూల్ 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. 2024 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలలో మండల స్థాయిలో ప్రథమ స్థానం, ద్వితీయ స్థానం, మూడవ స్థానంసాధించిన శ్రీ కావ్య స్కూల్ విద్యార్థిని కంచర్ల నిహారిక 586 మార్కులు, పరీక్షకు హాజరైన విద్యార్థులు 40 మంది పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారు 40 మంది 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు నిహారిక 586, స్నేహిత 583, యోగ చంద్ర శేఖర్ 581, రంగా వైష్ణవి 581 ఈ ఆణిముత్యాలను పాఠశాల ప్రధానో పాధ్యాయులు రీతిష్, టీ.నాయరు, ఇంచార్జి నాగరాజు, ఉపాధ్యాయులు వీరిని ఘనంగా అభినందనలు తెలియజేశారు.



## ఎన్నికల నియమావళిపై ప్రజల్లో అవగాహన

### - సిఐ రామకోటయ్య

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: బాలికల పాఠశాల ఆవరణలో స్థానిక ఎస్సై బి.నరసింహా రావు ఎన్నికల నియమావళిపై ప్రజల్లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్సై నరసింహారావుతో పాటు కంభం సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకోటయ్య సిబ్బందితో పాల్గొని వారు ప్రజలతో మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఎటువంటి చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు ఏ ఒక్కరూ పాల్పడవద్దని మండల కేంద్రంలోని బాలికల పాఠశాల సమీప బజారులో ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సామాజిక మాధ్యమాలను వేదిక చేసుకుని వ్యక్తిగతంగా కానీ, రాజకీయంగా కానీ, విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఇరు పార్టీల అభిమానులు ఎవ్వరూ కూడా ప్రవర్తించరాధని, ఒకవేళ ప్రవర్తిస్తే వారి మీద చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అలానే యాబై వేలకు మించి నగదు తీసుకు వెళ్ళేటప్పుడు తప్పనిసరిగా నగదుకు సంబంధించిన పత్రాలు ఉండాలని లేని పక్షంలో ఆ నగదుని సీజ్ చేస్తామన్నారు. అలానే గ్రామాల్లో ఎక్కడైనా గొడవలు అల్లర్లకు ఎవరూ పాల్పడవద్దని, ఒక వేళ ఎక్కడైనా గొడవలు జరిగితే స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందజేయాలని కోరారు. అలానే ప్రతి ఒక్కరూ పోలీసులకు, అధికారులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై బి.నరసింహా రావు, సిఐ రామకోటయ్యతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పదవ తరగతి ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

అద్దంకి, మేజర్‌న్యూస్: సోమవారం విడుదలైన పదవ తరగతి ఫలితాలలో అద్దంకి బంగ్లా రోడ్డు నందుగల శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పాఠశాల నుంచి మొత్తం 102 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కె రవీంద్రబాబు తెలిపారు. 590 కి పైగా ఒక విద్యార్థి, 580 మార్కులకు పైగా 9 మంది విద్యార్థులు, 550 మార్కులకు పైగా 37 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఎన్ నిహిత 591 మార్కులతో మొదటి ర్యాంకు సాధించింది. బి యశస్విని 589 మార్కులతో రెండవ స్థానంలోనూ, సోనీ రమ్యశ్రీ 586 మార్కులతో మూడవ స్థానంలోనూ, చాతుర్య,హాసిని లు 585 మార్కులతో నాలుగవ స్థానంలోనూ, టి పూజిత 584 మార్కులతో 5వ స్థానంలోనూ, యు హాసిత 582 మార్కులతో ఆరవ స్థానంలోనూ, అవినాష్, దీపక్ రెడ్డి 580 మార్కులతో ఏడవ స్థానంలోనూ నిలిచారు. ఆమేరకు మంగళవారం ఉదయం పాఠశాల ఆవరణలో అభినందన సభ జరిగింది. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్రబాబు, వైస్ ప్రిన్సిపాల్ అంజూన్, ఏజీఎం అంజయ్య, ఆర్ ఐ అనిల్ కుమార్, సి బ్యాచ్ ఇన్చార్జ్ శ్రీహరి, కోఆర్డినేటర్ శ్రీనివాస్, డీన్ కోటయ్య ఏఓ నారాయణస్వామి, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.




## ముత్తుముల సమక్షంలో 20 కుటుంబాలు చేరిక

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన 5వ వార్డు మెంబర్ ఉడుముల ప్రవీణ్ 20 కుటుంబాలతో సహా వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికీ టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో అశోక్ రెడ్డి విజయం తథ్యమని వారికీ అత్యధిక మెజార్టీ వచ్చేందుకు కృషి చేస్తామన్నారు.



## వైసీపీలోకి గడికోట పంచాయతీ వాసులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని గడికోట పంచాయతీలోని గడికోట, దేవనగరం గ్రామాలకు చెందిన 30 కుటుంబాలు మంగళవారం ఎం.ఎల్.ఏ అభ్యర్థి కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేరిన వారిలో గుట్టపాటి ఈశ్వరయ్య, పోతుగంటి కాశయ్య, గుట్టపాటి గుర్రయ్య, గుట్టపాటి పీరయ్య, గుట్టపాటి చిన్న హుసేనయ్య, గుట్టపాటి సిద్దయ్య, చెరుకూరి వనూరు, కలగట్ల పీరయ్య, గుట్టపాటి కాశీం పీర తదితరులకు ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై మా వంతు 2024 ఎన్నికల్లో నాగార్జున రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించడం కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.పి కడప వంశీధర్ రెడ్డి, సర్పంచ్ సారె శివయ్య, ఎం.పి.టి.సి పిడుగు శ్రీనివాస రెడ్డి, బొర్రా క్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాసవి విద్యానికేతన్ విద్యార్థుల ప్రభంజనం

కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలో గల వాసవి విద్యానికేతన్ స్కూల్ 10వ తరగతి విద్యార్థులు 2023- 2024 సంవత్సరంలో 10వ తరగతి పరీక్ష ఫలితాలలో మొత్తం 600 మార్కుల గాను 595 మార్కులు సాధించి ప్రకాశం జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిన వాసవి విద్యానికేతన్ కంభం విద్యార్థి పివి రామ్ చరణ్ స్టేట్ ర్యాంక్ సాధించారు. రామ్ చరణ్‌ను వాసవి విద్యానికేతన్ చైర్మన్ గోళ్ళ రత్నం( బాబు), కరస్పాండెంట్ గోల కల్పనా సన్మానించారు. వాసవి విద్యానికేతన్‌లో 214 మంది పదవ తరగతి విద్యార్థులు ఉండగా విజయం సాధించారు. వీరిలో ఫస్ట్ డివిజన్లో పాస్ అయిన వారు 212 మంది, 590కి పైగా మార్పు సాధించిన విద్యార్థులు 7 మంది, 580కి పైగా బార్కో సాధించిన వారు 28 మంది, 550కి పైగా మార్పులు సాధించిన వారు 15 మంది 500కు పైగా మార్కులు సాధించిన వారు 147 మంది ఉన్నారు. వీరిని వాసవి విద్యానికేతన్ చైర్మన్ గోళ్ళ రత్నం, కరస్పాండెంట్ కల్పన, ఉపాధ్యాయులు, అభినందనలు తెలియజేశారు.



## సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్ సీఎం కావాలి

### - ఎనికల ప్రచారంలో అన్నా కోడలు అన్నా అనూష

పొదిలి,మేజర్‌న్యూస్: పేదలకు సంక్షేమ పథకాలు ఎదావిధిగా కొనసాగాలంటే జగన్ సిఎం కావాలని అన్నా రాంబాబు కోడలు, అన్నా కృష్ణచైతన్య సతీమణి అన్నా అనుషా అన్నారు.మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు గెలుపును కాంక్షిస్తూ మంగ్లవారం పట్టణంలోని బాపిస్టుపాలెం,టైలర్స్ కాలనీలలో అన్నా అనూష ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.వైకాపా ఐదేళ్ళ పాలనలో అందించిన సంక్షేమ పథకాలను వారు ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు.ఎంపిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని,ఎమ్మెల్యేగా అన్నా రాంబాబును గెలిపించాలని అభ్యర్థించారు.కార్యక్రమంలో మాజీ పట్టణ కన్వీనర్ షేక్ రబ్బానీబాష, వేల్పుల దాసు,నగర పంచాయతీ వైకాపా కన్వీనర్ షేక్ నూర్జహాన్‌బేగం,మండల మహిళా నాయకులు దోర్నాల వరలక్ష్మమ్మ,మాజీ ఎంపిటిసి షేక్ గౌసియాబేగం,తాతా లక్ష్మి సింధూరి,తాతా హరిత,తాతా మాధవి,మోరా అరుణ,మోరా సుబ్బమ్మ,దేవిరెడ్డి పుష్పాసుబ్బారెడ్డి,దేవిరెడ్డి రమాంజనేయులు,వరికూటి శిరీషా,గుంటూరి అనురాధ,ఎం శ్రావణి,పుష్ప,ఉడుముల రమణమ్మ,పద్మ,దోర్నాల మౌనిక,లక్ష్మి ,దింటకుర్తి ప్రసన్న,రాములేటి ఖాదరున్నీసా తదితరులు పాల్గొన్నారు.



## జడ్పి బాలికోన్నత పాఠశాల విద్యార్థినుల ప్రతిభ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఇటీవల వచ్చిన పది పరీక్షల ఫలితాల్లో గిద్దలూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినిలు తమ సత్తాను చాటారు. 582 మార్కులతో మొట్టమొదటి స్థానంలో నిలిచిన విజయశ్రీని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలా నాగభూషణ రెడ్డి శాలువతోసత్కరించి ఐదు వేల రూపాయలు బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా 582 మార్కులతో టాపర్గా నిలిచిన విజయశ్రీని ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణ అంకితభావం కలిగిన వారు జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని అందుకు ఉదాహరణ విజయశ్రీ నే అని, మన పాఠశాలకు, తల్లిదండ్రులకు, గిద్దలూరు ప్రాంతానికి కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చిందని అభినందించారు. అంతేకాకుండా 573 మార్కులతో రెండవ స్థానంలో నిలిచిన షేక్ హసీనా, 566 మార్కులతో మూడో స్థానంలో నిలిచిన కే.వెంకట శ్వేతను ఉపాధ్యాయ ఉపాధ్యాయునిలు స్వీట్లు తినిపించి అభినందించారు. అలాగే వారి వారి సబ్జెక్టులలో వంద మార్కులు సాధించిన వారికి ప్రత్యేక పారితోషికం అందజేశారు.



## నేటి నుండి శ్రీసీతారామచంద్రస్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని బోయమడుగుల పంచాయతీ వెంకటాయచెరువు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానం నూతన విగ్రహప్రతిష్ఠ మహోత్సవాలు ఈ నెల 24 నుండి 27వ తేది శనివారం వరకు అత్యంత వైభవంగా నిర్వహించబడునని దేవస్థానం కమిటీ నిర్వాహకులు గ్రామపెద్దలు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం గణపతిపూజ పుణ్యాహవాచనం యాగశాల ప్రవేశం కలశస్థాపన మూలమంత్రజపం హోమపూజలు ప్రతిష్ఠ విగ్రహాలు ఉత్సవవిగ్రహాలకు జలాదివాసం హారతులు అదేవిధంగా రెండవరోజు గురువారం ఉదయం మూలమంత్ర జపం యంత్రాలకు రుద్రాభిషేకం విగ్రహాల గ్రామోత్సవం వివిధ హోమపూజలు మహానివేదన హారతులు సాయంత్రం హోమపూజలు విగ్రహాలకు ధాన్యాధివాస ఫలపుష్ప శయ్యాదివాసం నివేదన హారతులు మూడవరోజు శుక్రవారం ఉదయం హోమపూజలు అనంతరం శుభముహూర్త సమయంలో మూలయంత్ర ప్రతిష్ఠాపన మూలవిగ్రహ ప్రతిష్ఠాపన శిఖరకలశ ప్రతిష్ఠాపన అనంతరం మహాకుంభాభిషేకం మహాపూర్ణాహుతి శాంతికళ్యాణం తదుపరి అన్నదాన కార్యక్రమం సాయంత్రం గ్రామోత్సవం అదేవిధంగా చివరిరోజు శనివారం వసంతోత్సవం వనమహోత్సవం నిర్వహించబడునని పూజాకార్యక్రమాలు త్రిదండి అష్టాక్షరి సంపత్కుమార రామానుజజీయర్ స్వామివారు, శుద్ధచైతన్యానంద గిరి స్వామివార్ల అధ్వర్యంలో నిర్వహించబడునని ప్రతిరోజూ అన్నదానం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడునని భక్తులు అధికసంఖ్యాలో పాల్గొని విగ్రహప్రతిష్ఠ ఉత్సవాలు విజయవంతం చేయాలని గ్రామపెద్దలు తెలిపారు.



## మాగుంట కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ లలిత్ సాగర్

దర్శి, మేజర్‌న్యూస్ : ఒంగోలు యంపి మాగుంట శ్రీనివాస రెడ్డి కుటుంబాన్ని దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి భర్త లలిత్ సాగర్ మంగళవారం పరామర్శించారు. స్వర్గీయ మాజీ



యంపి మాగుంట సుబ్బారామి రెడ్డి తనయుడు విజయబాబు( 55) మృతి చెందారు. ఆయన మృత దేహాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట తాళ్లూరు యంపిపి తాటికొండ శ్రీనివాస రావు, టిడిపి నాయకులు, దర్శి రెండో వార్డు కౌన్సిలర్ విసి రెడ్డి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం మేనిఫెస్టోలో మహిళలకు అగ్రస్థానం :గొట్టిపాటి ఝాన్సీ







పంగులూరు, మేజర్ న్యూస్: మహిళాభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ ఎంతో కృషి చేసిందని, తెలుగుదేశం మేనిఫెస్టోలో సైతం మహిళలకు అగ్రస్థానం కల్పించాలని ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ సతీమణి గొట్టిపాటి ఝాన్సీ అన్నారు. మండలంలోని నార్నెవారి పాలెం గ్రామంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ కు మద్దతుగా వారి సతీమణి గొట్టిపాటి ఝాన్సీ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాలకు విచ్చేసిన గొట్టిపాటి ఝాన్సీ కి మహిళలు ఘన స్వాగతం పలికి హారతి పట్టారు. స్థానిక దేవాలయాల్లో, చర్చిలో ప్రార్థన చేశారు. తెలుగుదేశంపార్టీ సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరిస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలకు మహిళలకు జరిగే మేలు వివరిస్తూ మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో మహిళలకు అగ్రస్థానం కేటాయించడం జరిగిందని కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి తల్లికి వందనం పేరుతో సంవత్సరానికి 15 వేల రూపాయలు అందించడం జరుగుతుందని,అదేవిధంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 చొప్పున వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, అంతేకాక మహిళలపై జరిగే దాడులకు కఠిన శిక్షలు అమలు చేయడం జరుగుతుందన్నారు అలాగే ఆడపిల్లలు చదువుకోవాలనే కళాశాలల్లో 33 శాతం రిజర్వేషన్ ఇచ్చామని, డ్వాక్రా సంఘాలకు ఆర్థికసాయం అందించి వడ్డీలేని రుణాలు ఇచ్చిన ఘనత చంద్రబాబు నాయుడు దేనని అన్నారు, జగన్ రెడ్డి వడ్డీ లేని రుణాలు ఇవ్వట్లేదని, తెదేపా అధికారంలోకి వస్తే రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణం ఇస్తామని చంద్రబాబు ప్రకటించారన్నారు, ఐదేళ్లలో మహిళలపై దాడులు విపరీతంగా పెరిగాయని,మహిళలు అదృశ్యమైన కేసులు పెరిగాయని,మహిళలపై లైంగిక వేధింపులు, దాడులు పెరిగాయి మహిళలు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి తీసుకొచ్చారన్నారు మహిళలందరూ ఏకమై ఇలాంటి మహిళా వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దెదించాల్సిన సమయం ఆసన్నమైందని ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి అభ్యర్థులను గెలిపించి మహిళలకు మేలు చేసే ప్రభుత్వాన్ని తెచ్చుకుందామని ఝాన్సీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు టిడిపి,జనసేన,బిజెపి నేతలు కార్యకర్తలు గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.

## కల్పనారెడ్డి సమక్షంలో 20 కుటుంబాలు చేరిక



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలం సలకలవీడు గ్రామంలో బిక్కా వీరాంజనేయ రెడ్డి ఆద్వర్యంలో తెదేపాను వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందురు నాగార్జున రెడ్డి సతీమణి కేపి.కల్పనా రెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో 20 కుటుంబాలు చేరారు. మంగళవారం బేస్తవారిపేట మండలం సలకలవీడు గ్రామంలో బిక్క వీరాంజనేయ రెడ్డి ఆధ్వర్యంలో తెదేపాను వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందురు నాగార్జున రెడ్డి సతీమణి కేపీ కల్పనా రెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరిన పలకలవీడు గ్రామానికి చెందిన 20 కుటుంబాలు వీరంతా రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బేస్తవారిపేట మండల వైయస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపిలోకి చేరికలు

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కలుజులపాడు పంచాయతీలోని కొండారెడ్డి, కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన 25 వైసీపీ కుటుంబాలు మార్కాపురం నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల



రామిరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో నాగం రవికుమార్, భైరబోయిన నారాయణ, ఊడిగ శ్రీను, ఊడిగ రమేష్, నాగం వెంకట్రావు, నాగం వెంగయ్య, నాగం వెంకటేశ్వర్లు, నాగం వెంకట్రావు, మేకల శ్రీను(కిట్టయ్య), మేకల శ్రీను, నాగం శ్రీను, నాగం చిన్నశ్రీను, నాగం కాశయ్య, నాగం కాశి రాజు, నాగం తిరుపతయ్య, మేకల వెంకటస్వామి, నాగం ముసలయ్య, నాగం కాశయ్య, నాగం నారాయణ, నాగం వెంకట లక్ష్మమ్మ, వెంగయ్య తదితర 25 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పులియేముల ఏసుదాసు, మాజీ సొసైటీ అధ్యక్షులు తిప్పిరెడ్డి వెలిగొండ రెడ్డి, మండల టిడిపి కన్వీనర్ ఉడుముల చిన్నపరెడ్డి, మేకల అచ్చిరెడ్డి, నాలి బాలయ్య యాదవ్, తెలుగుదేశం కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పేదలకు సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్ సీఎం కావాలి

### – ఏపి ఐఐసి ఛైర్మన్ జంకె, మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా



పొదిలి,మేజర్‌న్యూస్: పేదలకు సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఏపి ఐఐసి ఛైర్మన్ జంకె వుంకటరెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా వెంకట రాంబాబులు అన్నారు. మంగ్గళ వారం మండలంలోని ఓబులక్కపల్లి, మూగ చింతల, కొండాయపాలెం, నంది పాలెం, మాదాలవారిపాలెం గ్రామాల్లో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్ ఐదేళ్ళలో ఇచ్చిన వాగ్దానాలను నూరు శాతం అమలు చేశారన్నారు.చంద్రబాబు భూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారనే విషయాన్ని ప్రజలు గుర్తించుకోవాలన్నారు.తొలుత ఓబులక్కపల్లి గ్రామంలో సర్పంచ్ ఆవుల వెంకట సుబ్బారెడ్డి,ఏపిఆర్ గ్రూప్స్ ఛైర్మన్ ఆవుల కృష్ణారెడ్డి,ఆవుల చంద్రశేఖరరెడ్డి,ఆవుల జయరామిరెడ్డిలు జంకె,అన్నాలకు పూలమాలలు వేసి,శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సంధర్భంగా ఆవుల కృష్ణారెడ్డి మాట్లాడుతూ తమ గ్రామంలో త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉందని,చెరువుకు సాగర్ జలాలు నింపాలని కోరారు.నియోజకవర్గానికి మేలు చేసే ఎంపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి,ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబులను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఎన్నికల ప్రచారానికి వచ్చిన జంకె,అన్నాలకు ఆయా గ్రామాల్లో ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు.మహిళలు తిలకం దిద్ది హారతులు పట్టారు.కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి,కెవి రమణారెడ్డి,మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాసులు,జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి,క్లాస్‌వన్ కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి,మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి,శివాలయం ఛైర్మన్ యక్కలి శేషగిరి,మాజీ ఎంపిపి కోవిలకుంట్ల నరసింహారావు,మాజీ జడ్పిటిసి వి సాయిరాజేశ్వరరావు,సంగు గోపాల్‌రెడ్డి, మందలపు శ్రీనివాసరెడ్డి, నగర పంచాయతీ ఎస్సీసెల్ అధ్యక్షులు మల్లాపురం నరసింహులు,అధికార ప్రతినిధి కోగర వెంకట్రావ్,అంబవరపు నారాయణరెడ్డి,మీగడ ఈశ్వరరెడ్డి,వైస్ వెంకటేశ్వరరెడ్డి,మాజీ సర్పంచ్ దోరశాల సుబ్బారెడ్డి, మాదాలవారిపాలెం సొసైటి అధ్యక్షులు ఆనికాళ్ళ ఈశ్వరరెడ్డి, మూగచింతల సర్పంచ్ దేవరపు చిన్నమ్మి వెంకటేశ్వర్లు,యువ నాయకులు శిరిమల్లె కోటేశ్వరరావు,మాజీ ఎంపిటిసి దోర్నాల నారాయణరెడ్డి, బజాజ్ రమణారెడ్డి,సాంసన్,బీరం నారాయణరెడ్డి, గుంటూరి నాగిరెడ్డి,గుంటూరి పిచ్చిరెడ్డి,గుంటూరి శ్రీనివాసరెడ్డి,ఆనికాళ్ళ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మినరల్ వాటర్ చలివేంద్రాన్ని ప్రారంభించిన 'శిద్దా'

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః శ్రీ అభయ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వర్గీయ శిద్దా సీతారత్నం జ్ఞాపకార్థం ఆమె భర్త ప్రముఖ పారిశ్రామికవేత్త శిద్దావెంకటేశ్వరరావు ఏర్పాటు చేసిన ఉచిత మినరల్ వాటర్ చలివేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామిక వేత్త శిద్దా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దాదాపు 14 సంవత్సరాలుగా ఆనవాయితీగా ప్రతి వేసవి కాలంలో మినరల్ వాటర్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని, ప్రజల దాహార్తి తీరుస్తున్నామని, ఈ సంవత్సరము





కూడా ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అభయ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.మద్దాళి మాధవరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తన భార్య శిద్దా సీతారత్నం జ్ఞాపకార్థం శిద్దా వెంకటేశ్వరరావు చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నందుకు శిద్దా కుటుంబీకలకు మద్దాళి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిద్దా వెంకటేశ్వర ప్రసాదు, శిద్దా సాయిబాబు, శిద్దా వెంకట ఆంజనేయ వరప్రసాదు, కారు ట్రావెల్స్ యజమానులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు.

# బడుగు బలహీనవర్గాల అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

## టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

మర్రిపూడి, మేజర్ న్యూస్ : బడుగు బలహీన వర్గాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మంగళవారం మండలంలోని జువ్వి గుంట, రావిల్లవారిపాలెం, రేగలగడ్డ, ధర్మవరం, వెంకట కృష్ణాపురం గ్రామాల్లో ఆయన విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి స్వామి మాట్లాడుతూ భావితరాల బిడ్డల భవిష్యత్తు చంద్రబాబునాయుడు తోనే ముడిపడిందన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధుల పెన్షన్ 4000 కి పెంచడంతో పాటు, నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వచ్చి ఇవ్వడం జరుగుతుందన్నారు. బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ 4000 ఇచ్చే విధంగా తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందన్నారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన బాబు సూపర్ సిక్స్ పథకాలు విస్తృతంగా ప్రజలకు వివరించాలని స్వామి నాయకులను కోరారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారం చేపట్టాక బీసీ, ఎస్సీ ఎస్టీలపై, దాడులు పెరిగాయన్నారు. ఒక దళిత మంత్రిగా చలామణి అవుతున్న ఆదిమూలపు సురేష్ ఏనాడైనా దళితులపై జరిగిన దాడులపై అసెంబ్లీలో గలమెత్తారా అని నిలదీశారు. దళిత ద్రోహి ఆదిమూలపు సురేష్ ను కొండపి నియోజకవర్గంలో అడుగుపెట్టకుండా మీ పవిత్రమైన ఓటును ఎంపీ అభ్యర్థిగా శ్రీనివాసరెడ్డిని, ఎమ్మెల్యేగా తనని గెలిపించాలని స్వామి కోరారు. ఎన్నికల ప్రచారంలో జువ్విగుంట పంచాయతీ, విజయలక్ష్మి పేటకు చెందిన నీలిశెట్టి సుబ్బారావు, పాశం నాగార్జునతో పాటు నాలుగు కుటుంబాల వారు స్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నరసారెడ్డి, మాజీ ఎంపీపీ ఏర్రమోతు శ్రీనివాసులు, నరసింహారావు, వీరనారాయణ, హనుమారెడ్డి తోపాటు ఆయా గ్రామాల టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# నాయి బ్రాహ్మణుల అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

### - దేవాలయల పాలక వర్గాలలో స్థానం కల్పిస్తాం

### - సూపర్ సిక్స్ పథకాలు గురుంచి ప్రజలకు తెలియచేసిన గొట్టిపాటి

దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలో దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రచారం నిర్వహిస్తుండగా లక్ష్మిని చూసిన ప్రజలు లక్ష్మి తన తాత గొట్టిపాటి హనుమంతరావులనే ఉందని మొక్కట్లు, నడవడిక, మాట తీరు, ఆమె మాట్లాడే విధానం తాత మాదిరిగానే ఉందని పలువురు గొట్టిపాటి లక్ష్మితో అన్నారు. దర్శికి 1996లో ఉప ఎన్నిక జరిగిందని, నారపుశెట్టి శ్రీరాములు మృతి చెండటంతో ఉప ఎన్నిక అనివార్యం అయ్యింది. ఆ ఎన్నికలో నారపుశెట్టి పాపారావు టిడిపి అభ్యర్థి పోటీ చేశారు. గెలుపు గొట్టిపాటి హనుమంతరావు భుజ స్కందాలపై వేసుకొని ప్రతి గడప గడపకు ప్రచారం నిర్వహించి ఆయన గెలిపించటం జరిగింది. అదేవిధంగా గొట్టిపాటి లక్ష్మి ప్రచారం నిర్వహిస్తుండగా పలువురు పెద్దలు నిన్ను చూస్తే మీ తాత హనుమంతరావు గుర్తు వస్తున్నాడని పలువురు లక్ష్మితోనే అంటున్నారు. ఈ సందర్భంగా గొట్టిపాటి మాట్లాడుతూ రాష్ట్రంలోని నాయి బ్రాహ్మణలకు గుర్తింపు తెచ్చింది టిడిపినేనని, ముఖ్యంగా దర్శిని అభివృద్ధి పథంలో నడిపించేందుకు పనిచేస్తామని లక్ష్మి వారికి భరోసానిచ్చారు. ఆమె తెలుగుదేశం అభ్యర్థిలా కాకుండా ఒక కుటుంబ సభ్యురాల్లాగా మంగళవారం తన కుమారుడిని తీసుకొని కటింగ్ కోసం ఒక బార్బర్ షాప్‌కు వెళ్లడం పెద్ద ఎత్తున ఇక్కడకు ప్రజలు చేరుకోవడం ఆమె సింపుల్గా ఉన్న పద్ధతి చూసి పలువురు ప్రజలు







చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బిసిలకు పని ముట్లు, ఆర్థికంగా ఏదేగెందుకు సబ్సిడీపై ఋణాలు అందచేసినట్లు దర్శి ఎన్.డి.ఎ కూటమి ఉమ్మడి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శిలోని చిరు వ్యాపారుల సమస్యలు గొట్టిపాటి అడిగి తెలుసుకున్నారు. దేవాలయ పాలకవర్గాలలో నాయి బ్రాహ్మణులకు అవకాశం కల్పించేందుకు మన తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది. మున్సిపల్ కాంప్లెక్స్‌లో నాయి బ్రాహ్మణులకు షాపులు కేటాయిస్తాం, ఇళ్ల స్థలాలు లేనివారికి ఇంటి స్థలం కేటాయిస్తాము అన్నారు.దర్శి పట్టణంలో చిరు వ్యాపారులతో మన తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రజలతో మమేకమై సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరెంట్ బిల్లుల పెంపు, గ్యాస్ ధరల పెంపు, పెట్రోల్ డీజిల్ పెంపుతో సామాన్యులు బతకలేకపోతున్నామని పలువురు మన గొట్టిపాటి లక్ష్మి దృష్టికి తేవడం జరిగింది. దీనిపై స్పందించిన లక్ష్మి రాబోయేది మన ప్రభుత్వమే మన ప్రభుత్వంలో పేదలకు మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు పేదల బతుకుల్లో మార్పు కోసం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అందనున్నాయని వివరించారు. పెన్షన్ల పెంపు విద్యుత్ ఛార్జీలు తగ్గింపు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేయడం ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలతో యువతకు ఉపాధి పెంచే విధంగా మెచ్చుకున్నారు. ఆ బార్బర్ షాప్ యజమానితో సాదాసీదాగా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇలా ఆ చుట్టుపక్కల ఉన్న షాపులన్నీ కలియతిరిగి నేను మీ లక్ష్మిని మీ గొట్టిపాటి లక్ష్మిని మీ ఆడబిడ్డను మీ అక్కను మీ చెల్లిని మీ ఇంటి బిడ్డను ఆదరించండి అభిమానించండి అంటూ ఆశీర్వదించాలంటే ఆ చిరు వ్యాపారులను అభ్యర్థించారు.

## నేడు ఉగ్ర నామినేషన్‌ను విజయవంతం చేయండి

పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నేడు నామినేషన్ వేస్తున్న సందర్భంగా కార్యక్రమానికి టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు అన్నారు. మండలంలోని తిరగలదిన్నె గ్రామానికి చెందిన టిడిపి నేతలతో బొట్లగూడూరు గ్రామంలోని కోటపాటి నివాసంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ప్రముఖ రియల్టర్ మల్లెబోయిన బాల బ్రహ్మయ్య, ఎంపీటీసీ బోట్ల నాగార్జున, మాజీ సర్పంచ్ మల్లెబోయిన గురుబ్రహ్మం, మేకల బాల గంగయ్య, మల్లెబోయిన రాజు, బాల కోటేశ్వరరావు, మల్లె బోయిన శివ, బాబు, ఆవుల ఉపేంద్ర, మేకల వెంకటరమణయ్య, మల్లెబోయిన శివరామయ్య, మల్లె బోయిన ఓంకారం, మల్లికార్జున, ఆవుల సుబ్బయ్య, ఆవుల రమణమ్మ, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

# ఎత్తిపోతల పథకాలకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తాం

### కొరిసపాడు గ్రామంలో గొట్టిపాటి తనయుడు హర్షవర్ధన్ ఎన్నికల ప్రచారం

అద్దంకి, మేజర్ న్యూస్: ఎత్తిపోతల పథకాలకు మొదట ప్రాధాన్యత కల్పిస్తూ వాడుకలో లేని అన్ని పథకాలను పునరుద్ధరిస్తామని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తనయుడు హర్షవర్ధన్ అన్నారు. కొరిసపాడు గ్రామంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ కు మద్దతుగా తనయుడు హర్షవర్ధన్ ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ



తన తండ్రి గొట్టిపాటి రవికుమార్ కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం 98శాతం హామీలు నెరవేర్చాలని అబద్ధాలు చెబుతున్నారని అన్ని వ్యవస్థలను అన్ని రంగాలను సంక్షోభంలోనికి నెట్టిన వైకాపా ప్రభుత్వం పనితీరును తెలుగుదేశం పార్టీ శ్రేణులు అంతా ప్రతి ఇంటికి వెళ్లి వివరించాల్సిన అవసరం ఉందన్నారు. వైకాపా ప్రభుత్వ ప్రతి స్కీం వెనుక ఒక స్కాం ఉందని అవినీతి విచ్చలవిడిగా రాజ్యమేలుతుందని, నిరోధించాల్సిన పాలకుడే పెంచి పోషిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొరిసపాడు మండలానికి తలమానికమైన ఎర్రం చిన్న పోలిరెడ్డి రిజర్వాయర్ గుండ్లకమ్మ ప్రాజెక్టు నుండి నీరు అందించేలా రూపకల్పన చేయడం జరిగిందని అందులో భాగంగా ఫీడర్ కెనాల్ కింద భూములు కోల్పోయిన రైతులకు ఒక ఎకరాకు 12 లక్షల చొప్పున 100 ఎకరాలకు నష్టపరిహారం అందించి దన్నుగా నిలిచింది నాటి తెలుగుదేశం ప్రభుత్వమేనని అన్నారు. తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే రైతాంగానికి ఆరోజు మార్కెట్ రేటుకు అనుగుణంగా డబ్బులు చెల్లించి అండగా ఉంటామని అన్నారు. ఇటీవల నారా చంద్రబాబు నాయుడు ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా గుండ్లకమ్మ ప్రాజెక్టు వద్దకు వచ్చినప్పుడు గొట్టిపాటి రవికుమార్ కూడా సమస్య గురించి క్లుప్తంగా వివరించడం జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి ప్రాధాన్యతగా ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి మండలంలోని చిన్న సన్నకారు రైతులు పంటలు పండించి



సస్యశ్యామలంగా ఉండేలాగా చేయడం జరుగుతుందన్నారు. దేశంలోని ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమానికి కృషి చేస్తుంటే ఇక్కడ మాత్రం మద్దతు ధర లేక ప్రోత్సాహం లేక రైతాంగం అప్పుల ఊబిలో చిక్కుకొని అయోమయ స్థితిలో ఉందన్నారు. తెదేపా హయాంలో గుడిపాడు గ్రామం ఉద్యాన పంటలతో ప్రభుత్వ ప్రోత్సాహంతో విరాజిల్లుతూ ఉండేదని కానీ నేడు నీరు లేక ఇబ్బంది పడుతున్న రైతులు మోటార్లు కింద పండించే పంటలకు పూర్తిస్థాయిలో నీరు అందక ఎండు ముఖం పట్టిన మొక్కలు దర్శనం ఇవ్వటం బాధాకరంగా ఉందన్నారు. నాడు నారా లోకేష్ సైతం ఉద్యానవన పంటలు సందర్శించి రైతులను మెచ్చుకున్న గ్రామం, రాష్ట్రంలోనే మంచి దిగుబడి సాగిస్తూ ఉత్తమ గ్రామంగా ఆదర్శంగా నిలిచిందని అలాంటి గ్రామం నేడు ఆ పరిస్థితి లేకపోవడం వైకాపా ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిదర్శనం అన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఏ ఒక్క రోజైనా రైతులు వారు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్షా సమావేశాలు నిర్వహించిన దాఖలు లేవని రైతు పట్ల జగన్ రెడ్డికి ఉన్న కపట ప్రేమకు ఇది ఒక ఉదాహరణ అన్నారు. తెదేపా అధికారంలోకి రాగానే అన్ని ఎత్తిపోతల పథకాలకు మరమ్మత్తులు పూర్తి చేస్తామని విద్యకు ప్రాధాన్యం ఇస్తామని, మెరుగైన ఆరోగ్యం కోసం వైద్య సేవలు, జాబు కావాలంటే కూటమి రావాలని, రాష్ట్రానికి పరిశ్రమలు తెచ్చి ఉద్యోగాలు కల్పిస్తామని హర్షవర్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా, బీజేపీ, జనసేన నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు దామచర్ల జనార్ధన్ నామినేషన్

**ఉ. 9 గంటలకు మినీ స్టేడియం నుండి ర్యాలీ ప్రారంభం**

**పాదయాత్రగా ప్రకాశం భవనానికి వెళ్లనున్న దామచర్ల**

**టిడిపి, జనసేన, బిజేపి శ్రేణులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి**

**ఎన్డీయే కూటమి అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ పిలుపు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: నేడు ఎన్డీయేకూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ నామినేషన్ వేయనున్నారు. ఉదయం 9 గంటలకు నగరంలోని మినీ స్టేడియం నుండి చర్చి సెంటర్ వరకు దామచర్ల ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో దామచర్ల నడుచుకుంటూ ప్రకాశం భవనం వద్దకు చేరుకోనున్నారు. టిడిపి, జనసేన, టిడిపి శ్రేణులు అత్యధిక సంఖ్యలో విచ్చేసి నామినేషన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయవల్సిందిగా దామచర్ల మీడియా ద్వారా కోరారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పసుపు వస్త్రాలు ధరించి ఈ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొవనల్సిందిగా సూచించారు. ఉదయం బాలాజీ తిరుపతిరావు ఫంక్షన్ హల్ నందు అందరకీ అల్పాహారం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# బాలినేనికి ఓటమి తప్పదు





ఒంగోలు, మేజర్‌న్యూస్ : బాలినేని శ్రీనివాసరెడ్డికి ఓటమి తప్పదని ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ హెచ్చరించారు. మంగళవారం ఉదయం ఒంగోలు నగరంలోని బాలాజీ తిరుపతిరావు ఫంక్షన్ హాల్‌లో వైసీపీ ముఖ్య నాయకులు రావూరి బుజ్జి, షేక్ బాచి, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సోపియాలు టిడిపిలోకి చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి దామచర్ల ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. వారితో పాటు పార్టీలోకి చేరిన అనుచరులు, కుటుంబ సభ్యులకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ బాలినేని పని అయిపోయిందన్నారు. తండ్రి, కొడుకు అరాచకానికి పార్టీని వీడి టిడిపిలోకి వస్తున్నారన్నారు. ఐదేళ్ళ పాలనలో రాష్ట్రంలో జగన్, ఒంగోలులో బాలినేని చేసిందేమి లేదు. మళ్లీ అవినీతి సొమ్ముతో ఓట్లు కొనుగోలు చేసేందుకు ఇతర పార్టీ నేతలతో బేరసారాలు చేస్తున్నారు. ఆ నేతలు వింటే ఓకే లేకుంటే బెదిరింపులకు దిగితున్నారని అన్నారు. సైకో పాలన పోవాలంటే చంద్రన్న అధికారంలోకి రావాలన్నారు. ప్రజలంతా చంద్రన్న పాలన కోసం ఎదురు చూస్తున్నారు. సైకిల్ గుర్తుకు ఓటేసి టిడిపి కట్టం కట్టాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నాయకులు మంత్రి శ్రీను, రవిచంద్ర, కఠాని నాగేశ్వరరావు, పెద్దిరెడ్డి సూర్యప్రకాశ్‌రెడ్డి, హనీఫ్‌ఖాన్, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఒంగోలులో వైసిపి ఖాళీ, టిడిపిలోకి భారీ వలసలు**

**అవినీతి సొమ్ముతో పక్క పార్టీ నేతలతో బేరసారాలు, ఆపై బెదిరింపులు**

**జగన్‌రెడ్డిని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధం**

**చంద్రన్న పాలన కోసం ఎదురు చూస్తున్న ప్రజలు**

**వైసిపి ముఖ్య నేతలు రావూరి బుజ్జి, షేక్ బాజితో పాటు 200మంది టిడిపి తీర్థం దామచర్ల జనార్ధన్ సమక్షంలో పార్టీలోకి చేరిక**

# నిన్నటి దాకా ఒక లెక్క, నేటి నుంచి నుండి ఒక లెక్క, నరేంద్రవర్మ విజయం పక్కా

**కనుల పండుగగా సాగిన వేగేశన నామినేషన్ పర్వం**

**వేగేశన నరేంద్రవర్మరాజు ప్రమాణ స్వీకారం విజయానికి సంకేతమలా వేలాదిగా తరలొచ్చిన జనం**

**నరేంద్ర వర్మ రాజు నామినేషన్ తెదేపా విజయం పక్కా అంటోన్న రాజకీయ విశ్లేషకులు**

**చరిత్రను తిరగరాయబోతున్న టీడీపీ, మిత్రపక్షం**

**ప్రజా మద్దతుతో భావపురి శిఖలో ఎగరనున్న పసుపు జెండా**





బాపట్ల, మేజర్‌న్యూస్: నియోజకవర్గ టీడీపీ, జనసేన బిజేపి కూటమి పార్టీల ఉమ్మడి అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ రాజు నామినేషన్ పర్వం కనులు పండుగగా సాగింది. ఇది నామినేషన్ మహోత్సవమా.. లేక బ్రహ్మోత్సవమా అన్న చందంగా సాగింది వేగేశన నామినేషన్ పర్వం, పిట్టలవాని పాలెం మండలం, అల్లూరు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో వేగేశన నరేంద్ర వర్మ టీడీపి, బీజేపి, జనసేన నాయకులు, అభిమానులు, కార్యకర్తలు వెంటనడువగా, కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాస్త్రోక్తంగా ఆలయ పూజా రులు పూజలు జరిపి నరేంద్రవర్మకి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం అశేష జనవాహిని నడుమ ప్రచార రథంపై ప్రజలకు అభివాదం చేస్తూ ఖాజీపాలెం, పిట్టలవానిపాలెం, చందోలు, రెడ్డి పాలెం, బిడారు దిబ్బ, బుద్ధాం, కర్లపాలెం, నందిరాజు తోట, బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ, దరివాద కొత్తపాలెం, శ్రీనివాస్ సినిమాహాల్ గడియార స్థంబం, నుండి ఎమ్మార్వో ఆఫీస్‌కు చేరుకుని ఎన్నికల అధికారికి నామి నేషన్ దాఖలు చేశారు. ఇంత జనాన్ని బాపట్ల పట్టణం ఒక్కసారి కూడా చూసుండొకపోవచ్చేమో అన్న అనుమానం కలుగక మానదు, ఈ దృశ్యాన్ని చూసిన వారెవరికైనా బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ వద్ద నుండి బాపట్ల పార్లమెంట్ నియోజక వర్గ ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్, మాజీ టీడీపీ ఎమ్మెల్సీ, ప్రస్తుత బీజేపీ నాయకులు అన్నం సతీష్ ప్రభాకర్ నరేంద్రవర్మతో కలిసి తహశీల్దార్ కార్యాలయానికి చేరు కున్నారు. జనసేన బాపట్ల నియోజ కవర్గ సమన్వయకర్త నామన శివన్నారా యణ ప్రచార రథంపై నుండి జనసైనికులను ఉత్సాహ పరుస్తూ నరేంద్ర వర్మ నామినేషన్ ప్రక్రియకు మరింత ఊపును తెచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపి, జనసేన, బీజేపీ పార్టీల నాయకులతో పాటు వేలాదిగా కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు. నామినేషన్ అనంతరం టీడీపి మాజీ ఎమ్మెల్సీ, ప్రస్తుత బీజేపీ నాయకులైన అన్నం సతీష్ ప్రభాకర్ మీడియాతో మాట్లా డారు. బాపట్ల ఎమ్మార్వో కార్యాలయంలో ఎలెక్షన్ రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేసేవరకూ సుమారు 30కిలోమీటర్ల మేర దారి పొడుగునా వేలాది మంది ప్రజలు, అభిమానులు పొద్దున్న ఏడు గంటల నుండి మధ్యాహ్నం 02:30 వరకూ ఎండను సైతం లెక్క చెయ్యకుండా వచ్చారన్నారు. బాపట్ల నియోజకవర్గ టీడీపి, బీజేపీ, జనసేన, కూటమి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశననరేంద్రవర్మ మాట్లా డుతూ ఇంతటి మండు టెండలో సైతం ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం 02:30 గంటలకు నామినేషన్ ప్రక్రియ వరకూ తనకు వెన్నుదన్నుగా నిలిచిన ప్రతి ఒక్క అభిమానికి, కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# గొట్టిపాటి లక్ష్మికి ప్రజలు బ్రహ్మారథం

**రోజురోజుకు పెరుగుతున్న టిడిపిలో చేరికలు-టిడిపి క్యాడర్‌లో పెరుగుతున్న జోష్**



దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ ఉమ్మడి ఎమెల్యే అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ సమక్షంలో దర్శి మండలం, రాజంపల్లి గ్రామం వారు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరటం జరిగినది. పార్టీలో చేరిన వారి వివరాలు ఫణిదపు వెంకట్రావు (అలియాస్ కళా వెంకట్రావు), దగ్గుమాటి రవికుమార్, మసాభత్తిన ప్రసాద్, రాచపూడి ఆదాము, రాచపూడి మూర్తెయ్య, రాచపూడి సైమాన్ తదితరులు పార్టీలో చేరటం జరిగినది. ఈ కార్యక్రమంలో రాజంపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు దామా గురువారావు, టీడీపీ నాయకులు దామా కృష్ణ, ఫణిదపు వెంకటరామయ్య, తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.




# టిడిపిలో వరుస చేరికలు

### - కార్యకర్తల్లో నూతనోత్సాహం

### - డాక్టర్ ఉగ్ర సమక్షంలో 65 కుటుంబాలు చేరిక

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలో టీడీపీలో వరుసచేరికలతో మండల నాయకులు కార్యకర్తల్లో నూతనోత్సాహంతో టీడీపీ అభ్యర్థుల విజయానికి భారీఆధిక్యత సాధించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.సోమవారం రాత్రి సి.ఎస్.పురం పట్టణానికి పలు కుటుంబాలు కనిగిరి అమరావతి గ్రౌండ్స్ నందు అదేవిధంగా మంగళవారం సిఎస్ పురం పట్టణం, బోయమడుగుల పంచాయతీ బాలుపల్లి గ్రామానికి చెందిన పలువురు మొత్తం సుమారు 65 కుటుంబాలు కనిగిరి నియోజకవర్గ టీడీపీ



అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సమక్షంలో మండల టిడిపి అధ్వర్యంలో వైసీపీ నుండి టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ఉగ్ర పార్టీలో చేరినవారికి కండువాలు వేసి సాదరస్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ, జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని రాష్ట్రాభివృద్ధి



ప్రజాసంక్షేమం చంద్రబాబునాయుడు నాయకత్వంలోని టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంతోనే సాధ్యమని వైసీపీ ప్రభుత్వంలో అవినీతి దుర్మార్గపు సైకోపాలనకు విసుగుచెంది రాష్ట్రప్రజలు రామరాజ్య ప్రజాపాలన కోసం ఎదురుచూస్తున్నారని చంద్రబాబుపై నమ్మకంతో పార్టీలో చేరుతున్నారని ప్రతిఒక్కరు కష్టపడి సమన్వయంగా పనిచేసి ఎంపీగా మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేగా నన్ను సైకిల్ గుర్తుమీద ఓటువేసి వేయించి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, మండల తెలుగుయువత అధ్యక్షుడు బత్తుల రమణయ్య(వెంకీ), క్లస్టర్ ఇంచార్జి యన్.సి.మాలకొండయ్య, సర్పంచ్ శ్రీరాంపద్మావతి, బొబ్బూరి రమేష్, జె.లక్ష్మీదేవి, తోట చిన్నా, కామనబోయిన వెంకటస్వామి, పోకల మాల్యాద్రి, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, పలువురు టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పేదలు సంక్షేమానికే సూపర్ 6 పథకాలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: పేదలు సంక్షేమానికే చంద్రబాబు సూపర్ 6 పథకాలు అని కొండేపి నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి స్వామి అన్నారు. మండలంలోని తూర్పు నాయుడు పాలెంలో ఎమ్మెల్యే స్వామి స్వగృహంలో మంగళవారం కారుమంచి గ్రామానికి చెందిన 15 కుటుంబాల వారు ఈదర ప్రభాకర్, మేడికొండ రవీంద్ర ఆధ్వ ర్యంలో వైసిపి పార్టీ నుంచి ఎమ్మెల్యే స్వామి సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ వైసిపి అరాచక పాలన చూసి వైసిపి శ్రేణులు



చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అని టిడిపిలోకి వలస వస్తున్నారు. చంద్రబాబు ఒక విజిన్ నాయకుడు అని రాష్ట్ర ప్రజలు నమ్ముతున్నారు. టిడిపి అధికారంలోకి రాగానే పాత కొత్త నాయకులను కలిపి సముచిత స్థానం తో కొండేపి నియోజకవర్గంలో టిడిపి పార్టీ బలోపేతానికి కృషి, నాయకులు, కార్యకర్తలు సమస్యలు పరిష్కారిస్తామని ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు చేస్తానని హామీ ఇచ్చారు. చంద్రబాబు సూపర్ 6 పథకాలతో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి సాధ్యమన్నారు. రాష్ట్ర ప్రజలు సంక్షేమానికి రాష్ట్ర అభివృద్ధికి టిడిపి పార్టీ శక్తి వంచన లేకుండా కృషి చేస్తుంది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఈదర ప్రభాకర్, అనుమాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం





హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కూటాగుండ్ల పంచాయతీలో మన ఊరు మన ఉగ్ర ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంఅభివృద్ధి చెందాలంటే చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని తెలుగుదేశం పార్టీ బీసీలకు ప్రాధాన్యతనిచ్చిందని బీసీలందరూ తెలుగుదేశం పార్టీకి అండగా ఉండాలని అభివృద్ధి కావాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలి అమరావతి కావాలంటే తెలుగుదేశం పార్టీకి ఓటెయ్యాలి రోడ్లు బాగుపడాలంటే కూటమి అభ్యర్థి గెలవాలి అని అన్నారు. అనంతరం నేడు జరగబోయే కూటమి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గారి నామినేషన్ కార్యక్రమం వేల సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఇంటింటికి తిరిగి శంఖారావం-సూపర్ సిక్స్ పథకాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు, కుందూరు నారాయణరెడ్డి, ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి, మురహరి నరసయ్య, గాయం రామిరెడ్డి, కందుల వెంకట సుబ్బారెడ్డి, ముక్కు నాసర రెడ్డి, చీకటివెంకట సుబ్బయ్య, కోటపాటి శేషయ్య, కూరాకు బాల నారాయణ, సుమిత్ర తిరుపతిరెడ్డి, పగడాల శ్రీరాములు రెడ్డి, మాస పోగు ఎర్రయ్య, కత్తి కిషోర్, కత్తి అజయ్, సుంకిశాల కృపయ్య, వేస పోగు ప్రతాప్, వేశపోగు రాజేష్, కూటగుండ్ల గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్యామల పుల్లారెడ్డి, దేవి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, దేవి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, దేవి రెడ్డి వెంకటరెడ్డి, దేవి రెడ్డి కొండారెడ్డి, దేవి రెడ్డి కోటిరెడ్డి,కట్ట రాంబాబు, వేసపోగు ప్రతాప్, పంచాయతీ నాయకులు, శ్యామల పుల్లారెడ్డి, వేషపోగు ప్రతాప్,కట్ట రాంబాబు,వేము వెంకయ్య, పావులూరు శ్రీనివాసులు,దేవిరెడ్డి వెంకటేశ్వర్లు, దేవిరెడ్డి కొండ రెడ్డి,వేశపుగు ప్రభాకర్, దేవీరెడ్డి సుబ్బారెడ్డి, దేవిరెడ్డి , కోటిరెడ్డి , గాలం తిరపతయ,కుంచం వినయ్, దేవిరెడ్డీ శ్రీను, వేసపోగ్ మహేష్, ఉస్తేల బెంజి, మురారి నరసయ్య,కుంచం రాజశేఖర్,కనపర్తి నాగరాజు, జనసేన వేస్పోగు చేంద్ర , రామారావు, వేశపోగు ప్రశాంత్,వేషాపోగు ప్రవీణ్, వీసపోగు ప్రకాశం, కచరల్ తిరపాతయ, బత్తుల రవి,మళ్ళల కృష్ణాయ, కాచరల్ శ్రీనివాసులు, దొంత నారాయణ ,దొంతా, గోపాల్ కృష్ణ, గాడిదల వెంకటేశ్వర్లు,రామగైన వెంకయ్య, రామగిన వెంకటేశ్వర్లు, దొంట వేకట నారాయణ, దింత అదయ, గోన్ల్ చెన్నయ్య, దిసపటి వేడుకొండలు,ధింత రాంబాబు, దొంత శ్రీనివాసులు, దొంత వెంకటేశ్వర్లు దొంత శ్రీను, పెద్ద బాల కోటాయ, దొంతా పెద్ద వెంకటేశ్వర్లు, పరిసపోగు మోషే, దోసపటి నరసింహులు,గంటేనా శ్రీనివాసులు, ఆదాం, గొంది వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

పామూరు, మేజర్ న్యూస్ : రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు పిలుపునిచ్చారు. మండలంలోని బొట్లగూడూరు పంచాయతీలోని కొత్తపల్లి, అప్పమాంబ పురం గ్రామాలకు చెందిన 20 కుటుంబాలు వైసీపీ వీడి టిడిపిలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కోటపాటి జనార్దన్ రావు మాట్లాడుతూ ఐదేళ్ల రాక్షస పాలనలో



రాష్ట్రం అధోగతి పాలయిందన్నారు. గాడి తప్పిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టి అభివృద్ధిలో ఉరుకులు పెట్టించాలంటే విజన్ కలిగిన నేత నారా చంద్రబాబు నాయుడును సీఎంగా చేసేందుకు ప్రతి ఒక్కరు వీరా సైనికుల్లా పనిచేయాలన్నారు.మే 13 న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ఇరిగినేని రవి,అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, మనసుమల్లి నరసింహులు, కోట చిన్న వెంకటేశ్వర్లు, కోటపాటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## 6 నామినేషన్‌లు దాఖలు

కొండపి, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం కొండపి అసెంబ్లీ స్థానానికి సంబంధించి 6 నామినేషన్లు దాఖలైన్నట్లు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఆరవ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం. జై భీమ్ రావు భారత్ పార్టీ తరుపున కె.వి.కృష్ణరావు, తెలుగుదేశం పార్టీ తరుపున ఎమ్మెల్యే డి.ఎస్.బి.వి స్వామి, ఆయన సతీమణి రాజేశ్వరి తరుపునుంచి ఆ పార్టీ 2 నామినేషన్ సెట్లు దాఖలు చేశారు. అలాగే స్వంతంత్ర అభర్థులుగా వి.సుజాత, వై.వెంకటేశ్వర్లు, టీ.నాగరాజులు నామినేషన్లు దాఖలు చేసినన్నట్లు ఆర్‌వో తెలియజేశారు.

## నేడు శ్రీనివాస హాస్పిటల్ ప్రారంభోత్సవం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని కర్నూలు రోడ్డు నందు ఎస్బిఐ బ్యాంకు ప్రక్కన శ్రీనివాస హాస్పిటల్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం ఉదయం ఎనిమిది గంటలకు నిర్వహించబడునని వైద్యులు కందుల శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ వైద్యశాల నందు ముఖ్యంగా ఆర్థో, చిన్నపిల్లల సమస్యలపై చూడబడునని ఈ ప్రాంత ప్రజలందరూ ఈ సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, పెద్దలు అందరూ హాజరు కావాలని ఆయన తెలిపారు.

## జోరుగా ఎన్నికల ప్రచారం

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని టంగుటూరు పంచాయతీ పరిధిలో గలవెంకటాయపాలెం, యానాది సంఘంలో మంగళవారం రాత్రిఎన్నికల ప్రచారం కొనసాగింది.ఈ కార్యక్రమంలోమండల టిడిపి అధ్యక్షులు కామని విజయకుమార్, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు పాల్గొని మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాల పేద ప్రజల సంక్షేమం కోసం చంద్రబాబు ఎంతో కృషి చేశారని తెలిపారు. వైకాపా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్నడుగు బలహీన వర్గాలకు చేసింది ఏమీ లేదనితేల్చి చెప్పారు. తమ ప్రభుత్వం



అధికారంలోకి వస్తే యానాది సంఘం, వెంకటాయపాలెం కాలనీల అభివృద్ధి చేసి తీరుతామని హామీ ఇచ్చారు. అనంతరం వారు ఇంటింటికి వెళ్లిగ్రామస్తులతో సూపర్ సిక్స్ పథకాల గురించిగ్రామస్తులకు తెలిపారు. రానున్న ఎన్నికలలో కొండేపి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిడాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామిని, ఒంగోలు పార్లమెంటు టిడిపి అభ్యర్థిమాగుంట శ్రీనివాసరెడ్డిని అత్యధిక మెజార్టీ గెలిపించాలని యానాది సంఘం, వెంకటపాలెం కాలనీవాసులకు మండల టిడిపి అధ్యక్షుడు కే విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ చదవడం చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, నాయకులుచెడిపోతు నాయుడు, మక్కిన కోటేశ్వరరావు, రావి బ్రహ్మయ్య, ఉమామహేశ్వరరావు, కుందేటి వెంకట్రావు, మక్కిన వెంకట్రావు, ఉన్నం వెంకటేశ్వర్లు, పలువురు నాయకులు, మహిళ నాయకురాళ్లు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ నామినేషన్‌ను విజయవంతం చేయాలి

### - ప్రతి ఒక్కరూ వైట్ షర్ట్ ధరించి రావాలి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: నేడు కనిగిరిలో జరిగే కూటమి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గారి నామినేషన్ కార్యక్రమాన్ని మండలంలోని గ్రామాల ప్రజలందరూ వేల సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి అన్నారు. అలాగే గ్రామ కన్వీనర్లు గ్రామాల నుంచి వచ్చే ప్రతి ఒక్కరు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ప్రతి ఒక్కరూ వైట్ షర్ట్ ధరించి వచ్చే విధంగా తెలియజేయాలని అన్నారు. అలాగే హాజీపురం క్రాస్ రోడ్డు వద్ద మండల ప్రజలందరికీ భోజన ఏర్పాట్లు చేశామని ప్రతి ఒక్కరూ ఉగ్ర నరసింహారెడ్డి గెలుపుకు సహకరించాలని అన్నారు



## పాఠశాలలు పరిశీలించిన ఏఎంవో

కొండపి, మేజర్‌న్యూస్: మండలంలోని పలు పాఠశాలలు, మండల భవిత విద్య వనరుల కేంద్రాన్ని అకడమిక్ మానిటరింగ్ అధికారి రమేష్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పలు రికార్డులు పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో పరిస్థితులపై ఆరా తీశారు. భవిత విద్యా వనరుల కేంద్రానికి హాజరయే విద్యార్థులను సైతం విచారించారు.



కార్యక్రమంలో ఆయన వెంట ఎంఈవోలు కె.సురేఖ, రామారావు, దాసిరెడ్డిపాలెం ప్రధానోపాధ్యాయులు సీహెచ్ ఆంజనేయులు ఉన్నారు.

## క్రీడలతో శారీరక ధారుఢ్యం



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: క్రీడాలతో శారీరక దారుఢ్యం లభిస్తుందని ఒంగోలు రూరల్ సిఐ టివెక్స్ అజయ్ కుమార్ అన్నారు. నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు గ్రామంలో అడ్వాన్సుడ్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఏఎస్ఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను మంగళవారం సీఐ అజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. వేసవి సెలవుల్లో గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. అనంతరం క్రీడాకారులను సిఐ పరిచయం చేసుకున్నారు కొద్దిసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు కార్యక్రమంలో కొలకలూరి విజయ్ కొలకలూరి వినయ్ కొంజేటి సురేష్ బాబు మాదాసు రాంబాబు నిర్వాహకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. తొలిరోజు సి కింగ్స్ ఉప్పుగుండూరు యుసిసి ఉప్పుగుండూరు, జిఎంసిసి కొత్తపట్నం, ఎన్‌సివైఎఫ్ నిడమానూరు జట్ల మధ్య జరగగా యుసిసి ఉప్పుగుండూరు, జిఎంసిసి కొత్తపట్నం జట్లు గెలుపొందాయి.

## దోమల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత : డీఎంహెచ్ఓ



బాపట్ల, మేజర్‌న్యూస్: మరింత సమానమైన ప్రపంచం కోసం మలేరియా నిర్మూలనకై పోరాటం వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ. బాపట్ల పట్టణం శ్రీ పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాల ఆవరణలో వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్ విజయమ్మ అధ్యక్షతన ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం 25 ఏప్రిల్ పురస్కరించుకొని పత్రికా సమావేశం నిర్వహించారు. మలేరియా వ్యాధి నిర్మూలనకు, వ్యాధి రాకుండా ప్రజలలో అవగాహన కల్పించుట, ప్రజలకు విస్తృత సమాచారాన్ని తెలియపరుచుట ముఖ్య ఉద్దేశమని అన్నారు. దోమతెరలు వాడాలని, దోమ కాటు నుండి రక్షణ పొందాలని, పరిసరా లలో నీటి నిలువ లేకుండా చూసుకోవాలని, దోమలు పరిసరాలలో పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వాడిపడేసిన పాత టైర్లు, కొబ్బరి టెంకాయ లు, ప్లాస్టిక్ డిస్పో జల్ గ్లాసుల్లో నీళ్లు నిలువ ఉంచకుండా చూడాలని, నీరు నిలవ ఉన్నచోట దోమలు పెరగకుండా కిరోసిన్, పారాఫిన్ ఆయిల్స్ ను స్ప్రే చేయాలని అధికారుల కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రాజ్ కుమార్, సబ్ యూనిట్ అధికారి మహమ్మద్ యూసఫ్ షకీల్, పట్టణ సూపర్వైజర్ జే.రాంబాబు పాల్గొన్నారు.

## నందిగాం సురేష్‌ను గెలిపించుకుందాం: పెద్దిపోగు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: బాపట్ల వైసిపి ఎంపి అభ్యర్థి నందిగాం సురేష్‌ను అత్య ధిక మెజార్టీతో గెలిపించుకుందా మని రాష్ట్ర మాదిగ సంక్షేమ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు పెద్దిపోగు కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా ప్రజలకు సూచించారు. మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసు కుంటేనే మాదిగల అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు కొనసా గాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా జగనన్న పాలనలోనే సాధ్యమన్నారు. ఎన్నికల బరిలో నిలిచిన వైసిపి అభ్యర్థు లను గెలిపించుకోవాలని సూచించారు. బాపట్ల దళిత ఎంపి నందిగాం సురేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని పెద్దిపోగు కోటేశ్వరరావు పిలుపు నిచ్చారు.

# ప్రజల చేతికి చిప్ప ఇచ్చిన వైసీపీ ప్రభుత్వం



కర్లపాలెం, మేజర్ న్యూస్. ఆంధ్రప్రదేశ్ ను 8 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజల చేతికి చిప్ప ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల అన్నారు.కర్లపాలెం ఐలాండ్ సెంటర్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో 7 వేలు డి ఎస్ సి పోస్టులను టీడీపీ ప్రకటిస్తే ఎద్దేవా చేసిన జగన్మోహన్ రెడ్డి ఎన్నికలు ఇంకా రెండు నెలలు ఉందనగా డి ఎస్ సి కొరకు 6 వేల పోస్టులను జగన్ ప్రభుత్వం ప్రకటించడంపై విమర్శలు చేశారు. టీడీపీ బీజేపీతో బహిరంగ పొత్తు పెట్టుకొంటే వైసీపీ అక్రమ పొత్తు పెట్టుకొందన్నారు.చెప్పిన మాట నిలబెట్టుకొనడమే కాక మాట తప్పని,మడమ తిప్పని మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి అని దానికి పూర్తిగా బిన్నం జగన్మోహన్ రెడ్డి అన్నారు.అధికారంలోకి వస్తే కేంద్రం మెడలు వచ్చి ప్రత్యేక హోదా తెస్తానని ప్రగల్భాలు పలికిన జగన్మోహన్ రెడ్డి ప్రధానమంత్రి మోడీ వద్దకు వెళ్లి మొకరిల్లారని ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు 2 లక్షల రుణమాఫీ,పేదలకు 5 లక్షలతో పక్కా గృహం ,ఉపాధిహామీ పథకంలో రోజుకు 400 రూపాయిలు కూలీ ఇస్తామని షర్మిల ప్రకటించారు. వరద ముప్పు సమయంలో బాపట్ల వచ్చిన జగన్మోహన్ రెడ్డి నల్లమడను ఆధునీకరణ చేస్తానని చెప్పి దాని వైపు కన్నెత్తి చూడలేదన్నారు.స్థానిక శాసనసభ్యులు ఇసుక మాఫియాకు అడ్డాగా మరారన్నారు.బాపట్ల ఎమ్మెల్యేగా అభ్యర్థిగా గంటా అంజిబాబు ,ఎంపీ అభ్యర్థిగా జెడి శీలం గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యహోషువా, సిరాజ్ బేగ్ ,దేవరాజు,బాబూరావు, పఠాన్ రాజేష్ ,గంటా నవీన్ ,తోట వెంకటేశ్వరావు ,కంకిపాటి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీలకు టెంట్లు,మంచినీళ్లు, మజ్జిగ ఏర్పాటు



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండలం అనంతవరం, క్రాప గ్రామాలలో వ్యవసాయ కార్మిక సంఘం బాపట్ల జిల్లా సహాయ కార్యదర్శి బొనిగల సుబ్బారావు పని ప్రదేశాలలో కూలీలతో మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కి కేంద్ర ప్రభుత్వం 2 లక్షల కోట్ల రూపాయలను కేటాయించాలని. పని ప్రదేశంలో ఎండలు తీవ్రంగా ఉన్నందున టెంట్లు .ఓఆర్ఎస్ ప్యాకెట్లు .మజ్జిగ. మంచినీళు వంటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని ప్రతి కుటుంబానికి 200 రోజులు పని కల్పించి ప్రతి మనిషికి 600 రూపాయల వేతనం ఇవ్వాలని అలానే వేతనం 300 రూపాయల పెంచటంతో పని నిక్కచ్చిగా ఉండాలి అంటున్నారు అయితే ఉపాధి హామీ పథకం వచ్చిన మొదటి సంవత్సరంలో మాత్రమే పనిముట్లుగా పలుగు పారలు ఇవ్వటం జరిగినది. నేటికీ కూలీలల అందరి దగ్గర లేకపోవడం ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకు పని ప్రదేశంలోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఉపాధి కూలీలకు పనిముట్లు అదేవిధంగా వేసవి సమయంలో అతి తక్కువ సమయంలోనే పని ముగించుకుని ఇంటికి వచ్చేలా ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలని రెండు పూటలా పని పద్ధతి రద్దు చేయాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో అనంతవరం %ఖీూ% భేరి అంజయ్య . కారుమంచి సుభద్ర. మైల ముసలయ్య .ఎస్ అనురాధ సుజాత .బుల్లి బాబు. తదితరులు పాల్గొన్నారు

## రాణి రత్నప్రభకు ఘన సన్మానం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల అక్కా యపాలెం నందు జి.రాణి రత్న ప్రభ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయినికి ఉద్యోగ విరమణ సందర్భంగా వారిని భర్త చీరాలలో ప్రముఖ షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ రమేష్‌ను అదే ప్రాంగణంలోని జిల్లా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భవనం బద్రిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. గత 26 సంవత్సరాలు ఉపాధ్యాయినిగా, ప్రధానోపా ధ్యాయినిగా చీరాల, వేటపాలెం మండలాలలోని గ్రామీణ ప్రాంతాలలో పనిచేసి మంచి ఉపాధ్యాయినిగా పేరు పొందారని వారితో పనిచేసిన పలువురు ఉపాధ్యా యులు అన్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆ దంపతులను ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రాధమి క పాఠశాల యల్‌యఫ్‌యల్ ప్రధానోపాధ్యాయురాలు కె.రత్న ప్రభ, వాణి, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, జయరావు, శ్రీనివాసరెడ్డి, అనూరాధ, అంజమ్మ, బాలసుబ్రమణ్యం, ఖమరున్నిసా బేగం పాల్గొన్నారు.

# సెయింట్ ఆన్స్ కాలేజీలో ఘనంగా వీడ్కోలు సభ



వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాలలో బి.టెక్ ఆఖరి సంవత్సరం చదువుతున్న ఈసిఈ విద్యార్థులకు వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. టెక్ క్రేజ్ -2కె24 సభలో కళాశాల కరస్పాండెంట్ యస్. లక్ష్మణరావు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జగదీష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు ధృడమైన కృషి, చేసే పని పట్ల అంకిత భావము, తమకు ఉన్న విజ్ఞానాన్ని అందరితో పంచుకోవటము, నేర్చుకున్న దానిని ఆచరణలో పెట్టటము వంటి లక్షణాలను పెంపొందించుకొని సమాజ అభివృద్ధి కొరకు పాటు పడాలని ఆకాంక్షించారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ ఇన్చార్జి విభాగాధిపతి డాక్టర్ డి. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఈసిఈ విద్యార్థులు ఆధునిక టెక్నాలజిలను అభ్యసించి పురోభివృద్ధి చెందాలని తెలిపారు. ఆధునిక విజ్ఞానాన్ని అభ్యసించిన వ్యక్తులు దేశానికి సంపద వంటి వారని తెలిపారు. విద్యార్థులు, సృజనాత్మకత, మరియు ఉన్నతమైన ఆలోచన మరియు ఆచరణలతో వస్తు సేవలలో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పి భారత దేశాన్ని, ప్రపంచ దేశాలలో ఉన్నత స్థాయిలో నిలపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రాంగణ ఎంపికలలో ఉద్యోగాలను సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలను, వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం కళాశాల విద్యార్థులుచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో డా.సి.సుబ్బారావు (డైరక్టర్, అక్రిడిటే షన్స్), వివిధ విభాగాధిపతులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# చల్లని నీటి వెనుక వెచ్చటి కన్నీళ్లు

## కనుమరుగవుతున్న పేదవాడి ఫ్రిజ్ లు



రేపల్లె, మేజర్‌న్యూస్: వేసవి వచ్చిందంటే పేద, మధ్యతరగతి ప్రజలు దాహార్తిని తీర్చుకోవటానికి సరాసరి వెళ్ళేది చల్లటి నీటిని ఇచ్చే మట్టి కుండ వద్దకే అందుకే మట్టి కుండను పేదవాడి ఫ్రిజ్ అన్నారు. అయితే నేటి కంప్యూటర్ యుగములో మట్టికుండకు గిరాకీ తగ్గి పోతుంది. దీంతో ఈ వృత్తిపై ఆధారపడిన శాలివాహనుల జీవితాలు అగమ్యాగోచరంగా మారుతున్నాయి.రాష్ట్రంలో వేసవికాలంలో శాలివాహనుల మట్టి కుండలకు గిరాకీ ఉంటుంది. జనవరి నుంచి మే నెల వరకు శాలివాహన కుటుంబాలు కుండల తయారీలో నిమగ్నమవుతారు. మట్టి కుండలు, బిందెలు, పూల కుండీలు, చలివేంద్రం బానలు వంటి రకరకాల మట్టి వస్తువులు తయారు చేస్తుంటారు. అయితే మార్కెట్లోకి నేటి ఆధునిక యుగములో ప్లాస్టిక్, స్టీలు పాత్రలు విరివిగా రావడంతో మట్టి పాత్రల వాడకం తగ్గిపోయింది. ఏడాదిలో కనీసం వేసవికాలంలో మట్టి కుండలు, బిందెలు, కుజాలు, చలివేంద్రం బానలకు వరకు గిరాకీ ఉండేది. మార్కెట్లోకి ఫ్రిజ్ లు, చల్లటి నీటి వాటర్ క్యాన్లు రావడంతో వేసవికాలం నాలుగు నెలలు కూడా శాలివాహనులకు వృత్తి అంతంత మాత్రంగానే ఉంటుంది. గ్రామాలలో, పట్టణాలలో వందలాదిమందిగా ఈ వృత్తిపై ఆధారపడిన వృత్తిదారులు గణనీయంగా తగ్గి, ఇతర వృత్తులు, కూలి పనులకు వెళ్తున్నారు. దీంతో ఈ వృత్తిపై ఆధారపడి జీవించేవారి కుటుంబాలు వేళ్ళ మీద లెక్క వేసే స్థాయికి దిగజారి పోయింది. శాలివాహన వృత్తికి అంతంతమాత్రంగానే ఆదరణ ఉంటే, దీనికి తోడు గ్రామాలు, పట్టణాలలో వృత్తిదారులకు మట్టి దొరక్క అరకొరగా కుండల వృత్తిపై ఆధారపడిన శాలివాహనులు నానా అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కుండలు తయారీ చేసే శాలివాహన వృత్తిదారులకు చెరువులలో మట్టి తవ్వికెళ్లే హక్కులు ప్రభుత్వం కల్పించడం ద్వారా వృత్తిదారులకు కొంత మేలు జరుగుతుందని శాలివాహనులు అంటున్నారు. మట్టి కుండలు తయారీ శ్రమతో కూడిన పని కావడంతో 50 సంవత్సరాలు పైబడిన శాలివాహన వృత్తిదారులకు ఒంట్లో జవసత్వాలు సన్నగిల్లి, అనారోగ్యాలకు గురవుతూ పనిచేయలేకపోతున్నారు. దీంతో ఈ వృత్తిపై ఆధారపడిన శాలివాహన కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారు. ప్రభుత్వం చేనేత కార్మికుల మాదిరిగా 50 సంవత్సరాలు పైబడిన శాలివాహన వృత్తిదారులకు కూడా పింఛన్లు అందజేయాలని, కుండలు కాల్చే బట్టీలకు ప్రభుత్వం స్థలము కేటాయించి, కుండలు కాల్చే సమయంలో వర్షానికి కుండలు దెబ్బతినకుండా బట్టీలపై షెడ్లు నిర్మాణం జరపాలని శాలివాహన వృత్తిదారులు కోరుతున్నారు.

## ఎన్నికల ప్రచారంలో నాగార్జున రెడ్డి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో గాంధీ బొమ్మ సెంటర్‌లోని దేవాలయములో పూజల అనంతరం ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి వైఎస్‌ఆర్సిపి పార్టీలో ప్రజలకు మేలు జరిగిన పథకాలను వివరిస్తూ అలాగే ముందు రోజుల్లో జరగబోయే మంచిని గురించి చెబుతూ ముందుకు సాగిన కుందూరు నాగార్జున రెడ్డి గాంధీ బొమ్మ సెంటర్ నుండి ప్రతి షాప్‌కు పోయి సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ మే 13న జరగబోవు ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటు ఎమ్మెల్యే అభ్యర్థి అయిన (నన్ను) కుందూరి నాగార్జున రెడ్డి ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుపై ఏసీ వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఒక్కరిని కోరారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, వైస్ చైర్మన్ ఆర్డి రామకృష్ణ, మాజీ ఎంపీపీ కడప వంశిధార్ రెడ్డి, ముద్దర్ల శ్రీనివాసులు, కో ఆప్షన్ సభ్యుడు షేక్ మస్తాన్ వలి, ఎర్రం వెంకట్రాంరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, పోలుపల్లి శివ, పులి రామకృష్ణారెడ్డి గిద్దలూరు నగర పంచాయతీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు వైయస్ కాంగ్రెస్ పార్టీ జెసిఎస్ నాయకులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



## సొంత గూటికి చేరిన ముత్రాసు వెంకటేశ్వర్లు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని 9వ వార్డుకు చెందిన ముత్రాసు వెంకటేశ్వర్లు మంగళవారం మధ్యాహ్నం టిడిపిలో చేరగా తిరిగి సాయంత్రం వార్డు కౌన్సలర్ ముద్దర్ల శ్రీనువాసులు, సిఆర్ఐ మురళి ఆధ్వర్యంలో గిద్దలూరు నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందురు నాగార్జున రెడ్డి సమక్షంలో సాయంత్రం సొంత గూటికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.



## మండల వైసీపీ ఎస్సీ సెల్ నాయకుల విస్తృత ప్రచారం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి ముఖ్యమంత్రిగా జగన్మోహనరెడ్డి నాయకత్వంలో అధికారం చేపట్టడానికి ఒంగోలు పార్లమెంట్ వైసిపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, కనిగిరి అసెంబ్లీ వైసిపి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్‌లను గెలిపించాలని మండల వైసీపీ ఎస్సీసెల్ అధ్యక్షుడు లక్కిపోగు ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. గ్రామగ్రామాన జగన్, ప్రతిపల్లెకు జగన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని అరివేముల, ముండ్లపాడు గ్రామాల్లో పర్యటించి ముఖ్యమంత్రి జగనన్నను మరోసారి అధికారం ఇవ్వాలని రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు సంక్షేమం రాష్ట్రాభివృద్ధి వైసిపి ప్రభుత్వంతోనే సాధ్యమని సంక్షేమ పథకాలు అమలు కావాలంటే వైసీపీ అభ్యర్థులు చెవిరెడ్డి భాస్కరరెడ్డి, దద్దాల నారాయణను ఫ్యానుగుర్తుపై ఓటువేసి వైసిపి సంక్షేమ ప్రభుత్వానికి సహకరించి అండగా నిలబడి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో లక్కిపోగు ప్రకాష్, యల్.ప్రసాద్, ఏ.ఇమ్మానుయేలు, వై.ఎలీషా, వై.యాకోబు, భక్తపాల్ తదితర ఎస్సీ నాయకులు పాల్గొన్నారు.



## పోస్టల్ శాఖ 'జనంలోకి మనం'

కొండపి, మేజర్‌న్యూస్: పోస్టల్ శాఖ సిబ్బంది జనంలోకి మనం అనే కార్యక్రమంతో కొండేపి జెండా చెట్టు సెంటర్‌లో మంగళవారం క్యాంపెయిన్ నిర్వహించారు. పోస్టల్ శాఖలో ఉన్న ప్రమాద భీమా (యాక్సిడెంట్) పాలసీలను గురించి ప్రజలకు వివరించారు. ప్రమాద భీమా (యాక్సిడెంట్) పాలసీలు చేయించారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, ప్రకృతి విపత్తులు వంటి అనుకోకుండా సంభవించే ప్రమాదాల (యాక్సిండెట్‌ల) వలన జీవితాన్ని నష్టపోయినా కుటుంబ పెద్ద కోల్పోయిన కుటుంబాలకు ఈ యాక్సిడెంట్ పాలసీలు అండగా నిలుస్తాయని సౌత్ సబ్ డివిజన్ అధికారి రవికుమార్ రెడ్డి తెలిపారు. ఈ యాక్సిడెంట్ పాలసీలలో నివాభూపా పాలసీ ఆదిత్యా పాలసీలు డ్రైవర్ల కుటుంబానికి ఎంతో అండగా నిలుస్తాయని తెలిపారు. అందుబాటులో ని ప్రతి పోస్ట్ ఆఫీస్‌లో ఈ పాలసీలు చేస్తారని రవికుమార్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పలువురు పోస్టల్ సిబ్బంది భీమా పాలసీలు చేయించారు. పాలసీ చేయించు కోవాలి అనుకునే వారికి కావాల్సిన పత్రాలు. అందుకయే భీమా ప్రీమియంల (తక్కువ మొత్తంతోనే) గురించి సిబ్బందిని సంప్రదించాలని కోరారు.



## ఒక్కసారి కొండేపి నియోజకవర్గానికి అవకాశం కల్పించాలి
### - మంత్రి ఆదిమూలపు

జరుగమల్లి, మేజర్‌న్యూస్: జగనన్న మీ వద్దకు పంపించాడు మీకోసం మీ ఇంటికి మీ గడపకు వచ్చాను అంటూ రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి కొండేపి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని పచ్చవ రామచంద్రపురం నందనవనం గ్రామాల్లో గ్రామ వైసిపి నాయకులతో ముఖాముఖి కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన కొండేపిలో నామినేషన్ ప్రక్రియ కార్యక్రమం విజయవంతం చేపట్టినందుకు కొండేపి నియోజకవర్గ ఆరు మండలాల వైసీపీ కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలు మళ్లీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కంకణం కట్టుకున్నారు ప్రధానంగా ఉన్న కొద్దిపాటి సమయంలో ఇప్పటినుంచి కార్యకర్తలు నాయకులు కలిసిమెలిసి పనిచేసి పార్టీకి అభివృద్ధికి సహకరించాలన్నారు. ప్రధానంగా కొండేపి నియోజకవర్గం ఈసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయుటకు కార్యకర్తలు నడుము బిగించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్, మండల ఉపాధ్యక్షులు దుంప అనిల్ కుమార్ రెడ్డి, మండల జేసీసీ కన్వీనర్ టి.రామచంద్రయ్య, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు కే.ప్రశాంత్ రెడ్డి, నందనవనం సొసైటీ ప్రెసిడెంట్ కె.మధుసూదన్, పాలడుగు జగదీష్, పాడిబండ్ల నాగేశ్వరరావు, పి.వేణుగోపాల్, పి.కృష్ణమోహన్, మండల వైసీపీ సీనియర్ నాయకుడు పిన్నిక శ్రీనివాసులు, జరుగుమల్లి సర్పంచ్ కే.పున్నారావు, మాజీ కన్వీనర్ గాలి శీను, కొత్తపాలెం సర్పంచ్ బొట్లగుంట మాల్యాద్రి, ఎడ్లూరుపాడు వైసిపి నాయకులు సిహెచ్ సురేష్, సిహెచ్ శ్రీనివాసులు, పి.నరసింహారావు పి.రామారావు, టి.బ్రహ్మయ్య, టి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.



## నేడు మేరుగు నాగర్జున నామినేషన్

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్సిపి సంతనూతలపాడు ఎమ్మెల్యే అభ్యర్థిగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగు నాగార్జున బుధవారం నామినేషన్ వేయనున్నారు. తొలుత ఉదయం ఎనిమిది గంటలకు ఒంగోలు నుంచి ప్రారంభమయ్యి, పేర్నమిట్ట నుంచి నాయకులను, కార్యకర్తలను కలుపుకుని, సంతనూతలపాడు నుంచి భారీగా బయలుదేరి చీమకుర్తిలో రోడ్ షో చేసుకుంటూ బస్టాండ్ మీదుగా రెవెన్యూ కార్యాలయం చేరుకుని నామినేషన్ దాఖలు చేస్తారు. ఈ కార్యక్రమానికి నాలుగు మండలాల వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు హాజరై విజయవంతం చేయాలని, మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి, వేయించి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న తనను, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న నందిగం సురేష్‌ను గెలిపించాలని మేరుగు నాగార్జున విజ్ఞప్తి చేశారు.



## పది ఫలితాల్లో నారాయణ సిఓ, ఒలంపియాడ్ విద్యార్థుల విజయకేతనం

ఒంగోలు, మేజర్‌న్యూస్: పది ఫలితాల్లో నారాయణ సీఓ, ఒలంపియాడ్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. సబ్జెక్టులు వారీగా 100శాతం మార్కులు సాధించిన విద్యార్థులు మ్యాథ్స్‌లో 26 మంది, తెలుగులో 18 మంది, సైన్స్‌లో నలుగురు, సోషల్‌లో 05 మంది, ఈ విధంగా 592 మార్కులతో స్కూల్ ఫస్ట్ సాధించింది. స్కూల్ యావరేజ్ పరంగా 548 మార్కులు సాధించిన ఏకైక విద్యాసంస్థ నారాయణ సిఓ, ఒలంపియాడ్ స్కూల్ లాయర్ పేట. 590 పైగా 04 విద్యార్థులు, 580 పైగా 15 విద్యార్థులు 550 పైగా 60 విద్యార్థులు 500 పైగా 90 మంది విద్యార్థులు ఉన్నారు. 100కు 100శాతం ఉత్తీర్ణతతో జిల్లాలోనే ప్రథమ స్థాయిలో నిలిచింది. నారాయణ సిఓ అండ్ ఒలంపియాడ్ స్కూల్ ప్రిన్సిపాల్ సయ్యద్ నాగూర్ వలి మాట్లాడుతూ ఒకవైపు ఐఐటి, నీట్‌లో అత్యుత్తమ స్థానాలను కైవసం చేసుకుంటూనే ఎస్ఎస్‌సిలో కూడా ఉత్తమ ఫలితాలు సాధిస్తూనే ఉన్న ఏకైక విద్యాసంస్థ నారాయణ సిఓ అండ్ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులదే అని విద్యార్థినీ విద్యార్థులను ప్రశంసించారు. 2023 -2024 విద్యా సంవత్సరంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆటపాటలతో సందడి చేశారు. అలాగే ఈ విద్యా సంవత్సరంలో వివిధ విభాగాలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణి బహుమతుల్లో భాగంగా స్వర్ణ, రజిత, కాంస్య పతకాలను, ప్రశంసా పత్రాలను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నారాయణ స్కూల్స్ ఏజీఎం పెద్దిరెడ్డి, కోఆర్డినేటర్ శరత్ బాబు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ఇంటర్, 10వ తరగతి విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 2023-2024 విద్యా సంవత్సరం ఇంటర్మీడియటలో 800 మార్కులు, పదవ తరగతిలో 500 మార్కులు సాధించిన విశ్వబ్రాహ్మణ విద్యార్థిని, విద్యార్థులు మార్కుల లిస్టుతో స్థానిక మండల సంఘం ద్వారా ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ కమిటీకి దరఖాస్తులు పంపినచో, సెలక్షన్ కమిటీ వారిచే నిర్ణయించి, విద్యార్థులను అభినందించి ప్రోత్సాహక బహుమతులు అందజేయటం జరుగుతుందని, కావున ఉమ్మడి ప్రకాశం జిల్లాలో అర్హులైన విశ్వబ్రాహ్మణ విద్యార్థిని విద్యార్థులు ఈ నెల 30వ తేది నాటికి దరఖాస్తులు ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసాచారికి మండల సంఘం ద్వారా దరఖాస్తులు పంపటం, సంతనూతలపాడు నియోజకవర్గ స్థాయిలో అర్హత కలిగిన విశ్వబ్రాహ్మణ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని చీమకుర్తి మండల విశ్వబ్రాహ్మణ సంఘ ప్రధాన కార్యదర్శి గోనుగుంట సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## అట్టహాసంగా ఆమంచి నామినేషన్

చీరాల, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్ అభిమానుల మధ్య అట్టహాసంగా తన నామినేషన్ పత్రాన్ని ఆర్డీవో సూర్యనారాయణ రెడ్డికి అందజేశారు. అభిమానుల కోలాహలాల మధ్య స్థానిక ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం ఆమంచి కృష్ణమోహన్ తన నామినేషన్ పత్రాన్ని ఆర్డీవో అందజేశారు. పందిళ్ళపల్లి నుంచి చీరాల వరకు ఆమంచి కృష్ణమోహన్ భారీ ర్యాలి నిర్వహించగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల ముఖ్య అతిధిగా హాజరయ్యారు.

## టిడిపిలోంచి వైసీపీలోకి చేరికలు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీగా తెలుగుదేశం పార్టీ నుంచి చేరికలు జరుగుతున్నాయి. మండలంలోని దేవాంగపురి పంచాయితీ పరిధి లోని ఆయోధ్యనగర్ వాసులు పలువురు మంగళవారం తెలుగుదేశం పార్టీ నుంచి వైసీపీలోకి చేరి కరణం వెంకటేష్‌బాబుకు తమ పూర్తి మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా కరణం వెంటేష్‌బాబుకు టిడిపిలోంచి వైసీపీలోకి చేరిన నాయకులు పుష్ప గుచ్ఛం అందజేసి, దుశ్శాలవాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బండ్ల మోహన్, జకుల నాగేశ్వరరావు, బండ్ల జీవేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిమూలపుకు అండగా మహిళలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: కొండేపి నియోజకవర్గం గత పది సంవత్సరాల నుంచి ఎమ్మెల్యేగా గెలవకపోవడంతో కొండేపి నియోజకవర్గంలో ఉందని వైసిపి అధికారం 2019లో వచ్చినప్పటికీ అప్పట్లో కూడా కొండేపి ఓడిపోవడంతో కొండేప నియోజవర్గానికి ఆముడ దూరంలో ఉండటం ఇది గమనించిన మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనను కొండేపి నియోజకవర్గం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీగా అభ్యర్థిగా పోటీ చేసి 2024 జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసే విధంగా కృషి పట్టుదలతో పనిచేసి ప్రజలతో మమేకమవ్వాలని ఉద్దేశంతో తనని ఇక్కడ పంపించాడని రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి కొండేపి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబు తెలిపారు. మంగళవారం మండల పరిధి లోని పచ్చవ గ్రామంలో ప్రజలతో ఉద్దేశించి మాట్లాడుతుందా క్రమంలో అక్కడున్న మహిళలు ఒక్కసారిగా అన్నా మంత్రి అన్నా సురేష్ అన్నా నువ్వే మా కొండేపి నియోజకవర్గానికి కాబోయే ఎమ్మెల్యే మిమ్మల్ని మేము అఖండ మెజార్టీతో గెలిపిస్తాం మేమున్నాం అన్న మా జగనన్న పంపించాడు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్,పిన్నిక శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఆమంచికి వైయస్ షర్మిల బి-ఫారం

చీరాల, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధి ఆమంచి కృష్ణమోమన్‌కు రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల బి-ఫారాన్ని అందజే శారు. ఆమంచి కృష్ణమోహన్ నామినేషన్ పత్రం అందజేసే కార్యక్రమం నిర్వహించగా వైయస్ షర్మిల ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైయస్ షర్మిల ఆమంచి కృష్ణమోహన్‌కు బి-ఫారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా ఈర్ల గంగమ్మ తిరుణాల

బల్లికురవ, మేజర్ న్యూస్: బల్లికురవ మండల కేంద్రంలోని నక్కబొక్కలపాడు గ్రామ సమీపంలో వెలసిన ఈర్ల గంగమ్మ తిరుణాలను మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వ హించారు.రెండు రోజుల పాటు నిర్వహించనున్న తిరుణాల సోమవారం నుంచి ప్రారంభం కానుండడంతో చుట్టు పక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు తరలివచ్చారు.ఆలయంలో అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వ హించి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.కాగా తిరుణాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను చేపట్టారు.ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుత దీపాలతో ప్రత్యేకంగా అలంకరించి ముస్తాబు చేశారు.విద్యుత దీపాలతో అలంకరించిన చాందినీ బండ్లను ఊరేగించారు.అలాగే పలువురు భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించారు.